TIMES OF VARTHA (18-04-2025)MADKA_times of varha main (13-2).qxd 4/18/2025 6:44 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ శుక్రవారం, 18 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 261 పేజీలు 09 వెల : 6/-


## 2026 నాటికి
# నక్సలిజం ఇక చరిత్రే

### కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా



**న్యూఢిల్లీ :** నక్సలైట్లు కేవలం నాలుగు జిల్లాలకే పరిమితమై ఉన్నట్టు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే ఏడాది మార్చి 31 వ తేదీ వరకు నక్సల్స్ అంతం అవుతారని ఆయన పేర్కొన్నారు. నక్సల్స్‌ను రూపు మాపడంలో సీఆర్పీఎఫ్ వెన్నుముకగా నిలిచినట్టు ఆయన చెప్పారు. మధ్య ప్రదేశ్ లోని నీముచ్ జిల్లాలో గురువారం సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన రైజింగ్‌డే ఫంక్షన్ జరిగింది. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం నుంచి నక్సలైట్లను ఏరివేయడంలో సీఏపీఎఫ్ తోపాటు సీఆర్పీఎఫ్‌కు చెందిన కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలిపారు. కమాండో బెటాలియన్ ఫర్ రిజల్యూట్ యాక్షన్ ( కోబ్రా) యూనిట్, భద్రతా దళాల్లో ప్రత్యేకంగా పనిచేస్తున్నంది. గెరిల్లా, జంగిల్ యుద్ధాల్లో ఆ దళం ఆరితేరి ఉందని, నక్సల్స్‌ను ఎదుర్కోవడంలో కోబ్రా దళం ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తోందన్నారు. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 400 ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌లను ఏర్పాటు చేసినట్టు షా వెల్లడించారు. దీనివల్లే ఈ ప్రాంతాల్లో హింస తగ్గిందన్నారు. సుమారు 70 శాతం హింస తగ్గినట్టు చెప్పారు. ఇప్పుడు చివరిదశకు చేరుకున్నట్టు చెప్పారు. దేశ భద్రత కోసం సీఆర్పీబఫ్ చేసిన సేవలు అసాధారణమైనవని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉగ్రవాదులతో పోరాడటం లోనైనా, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పాలన్నా, నక్సలైట్లను ఎదుర్కోవాలన్నా, సీఆర్పీఎఫ్ చేస్తున్న పోరాటం అసామాన్యమైందన్నారు. ప్రతి అచీవ్‌మెంట్‌లో సీఆర్పీఎఫ్ జవాన్ల పాత్ర కీలకంగా ఉన్నట్టు చెప్పారు. వాస్తవానికి ప్రతి ఏడాది మార్చి 19న సీఆర్పీఎఫ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1950 లో ఈ రోజునే కేంద్ర హెూం మంత్రి వల్లభాయ్ పటేల్ జెండాను దళానికి అందజేశారు. అయితే ఈ ఏడాది సంబరాలను పొడిగించిన నేపథ్యంలో ఏప్రిల్ 17న పరేడ్ నిర్వహించారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈడి, సిబిఐ, ఈసి బిజెపి జేబు సంస్థలు

- దేశవ్యాప్తంగా బిజెపి కో హటావో... దేశ్ కో బచావో ఉద్యమం
- దేశవ్యాప్తంగా బిజెపి ఫాసిస్టు పాలన కొనసాగుతుంది
- దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీకి పెరుగుతున్న ప్రతిష్టను చూడలేకనే ఈ డి కేసులు
- నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్ కు సంబంధమేంటి
- అక్రమ కేసులతో కాంగ్రెస్ నేతలు భయపడరు. వేధింపులకు గురి చేస్తే దేశవ్యాప్త సమ్మె
- అక్రమ కేసులను నిరసిస్తూ గన్ పార్క్ నుండి బషీర్ బాగ్ వరకు భారీ ర్యాలీ
- ర్యాలీ పాల్గొన్న మీనాక్షి నటరాజ్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి కాజా భాయ్



భారతదేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ గత 11 సంవత్సరాలుగా ఫాసిస్టు పాలన కొనసాగిస్తుందని, తెలంగాణ కాంగ్రెస్ వి పార్టీ వ్యవహారాల ఇంచార్జ్, మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. 2012 నాటి నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమంగా ఎఐ సి సి మాజీ అధ్యక్షురాలు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లకు దేశవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాధరణ చూసి ఓర్వలేని నరేంద్ర మోడీ, అమిత్ షా ద్వాయం నేషనల్ హెరాల్డ్ కేసులో ఎటువంటి ప్రమేయం లేకున్నప్పటికీ బిజెపి జేబు సంస్థ అయిన ఈ డి వేసిన చాట్ షీట్లో వారి పేర్లను జోడించడాన్ని నిరసిస్తూ హైదరాబాదులోని ఈడీ కార్యాలయం ఎదుట టిపిసిసి పిలుపుమేరకు భారీ ధర్నాను గురువారం నిర్వహించారు. గతంలో ఈ కేసుతో రాహుల్ గాంధీకి, సోనియా గాంధీకి ఎటువంటి ప్రమేయం లేదని అవినీతికి పాల్పడలేదని, నిధుల దుర్వినియోగం జరగలేదని 2016 నుండి వాదనను వినిపిస్తూనే ఉన్నామని అయినప్పటికీ, తమ నేతలకు ఎటువంటి ప్రమేయం లేనప్పటికీ కేసుల పేరుతో వేధించడం వారి ఫాసిస్ట్ పాలనకు నిదర్శమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిశితంగా విమర్శించారు. రాహుల్ గాంధీ

మిగతా 9లో..

# కంచ గచ్చిబౌలి భూమిని ప్రైవేట్‌కు ఇవ్వం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటు పరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. భూములు ప్రైవేటువ్యక్తి పరమవకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని చెప్పారు. గురువారం గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మహేశ్‌కుమార్‌గౌడ్ హెచ్‌సీయూ వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితాసబర్వాల్ రీట్వీట్‌పై స్పందించారు. స్మితాసబర్వాల్ ఏ ఉద్దేశంతో రీట్వీట్ చేశారో ఆమెకే తెలియాలని పేర్కొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీం పాక్షిక స్టే

### వక్ఫ్ జోలికెళ్లొద్దు

న్యూఢిల్లీ : వివాదాస్పద వక్ఫ్ చట్టంలోని కొన్ని భాగాల అమలుపై సుప్రీంకోర్టు పాక్షికంగా స్టే విధించింది. వక్ఫ్ బోర్డులు, కౌన్సిల్ లో కొత్తని యామకాలను తదుపరి విచారణ తే దీ మే 5 వరకూ సుప్రీంకోర్టు నిలిపి వేసింది. ప్రస్తుతానికి వ క్ఫ్ బోర్డులలో మార్పులు ఉండవు అలాగే మే 5 వరకూ వక్ఫ్ బై యూ జర్ నిబంధనను డీ నోటిఫై చేయకూడదని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజయ్ ఖన్నా ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ బోర్డులకు ఎటువంటి నియామకాలను చేపట్టబోమని కేంద్రప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి హామీ ఇచ్చింది. కొత్త చట్టం వక్ఫ్ బోర్డు సభ్యుల కూర్పులో మార్పులకు వీలు కల్పించింది. అలాగే ముస్లింలు కాని వారిని సభ్యులుగా చేయడం తప్పని సరి అని నిర్దేశిస్తోంది. 2025 వక్ఫ్ చట్టం ప్రకారం సుప్రీంకోర్టు పేర్కొన్న తదుపరి విచారణ తేదీ వరకూ బోర్డులేదా కౌన్సిల్ లకు ఎటువంటి నియామకాలు చేపట్టబోరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హామీ ఇచ్చారు. నోటిఫికేషన్ ద్వారా, లేదా గెజిట్ ద్వారా ఇప్పటికే ప్రకటించిన వక్ఫ్ బై యూజర్ తో సహా వక్ఫ్ స్థితిలో ఎటువంటి మార్పులు ప్రభుత్వం చేపట్టబోదని ఆయన హామీ ఇచ్చినట్లు సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం వక్ఫ్ ఆస్తుల స్వభావంలో ప్రస్తుతానికి ఎలాంటి మార్పులు ఉండవు.



కేంద్రప్రభుత్వం తరుపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదిస్తూ, స్పందన దాఖలు చేయడానికి ఏడురోజుల వ్యవధికావాలని కోరారు. కాగా సుప్రీంకోర్టు ఐదురోజుల పాటు గడువును అనుమతించింది. ఐదు రోజులలోగా పిటిషనర్లు తమ వాదనలు విని పించేందుకు కోర్టు అవకాశం ఇచ్చింది. కేసు విచారణ ఆరంభమైన వెంటనే సొలిసిటర్ జనరల్ మెహతా తన వాదన వినిపిస్తూ, ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ వక్ఫ్ చట్టాన్ని నిలిపివేయడం అసాధారణ చర్యగా అభివర్ణించారు. చట్టంలోని నిబంధనలను క్షుణ్ణంగా చూడాలని, కేవలం నిబంధనలను చదివి నిర్ణయాన్ని తీసుకోరాదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేయడానికి ముందు లక్షలాదిమంది అభిప్రాయాలను తీసుకున్నదని, గ్రామాలకు గ్రామాలనే వక్ఫ్ లుగా తీసుకున్నారని, ప్రైవేటు ఆస్తులను ఏకపక్షంగా వక్ఫ్ లుగా తీసుకున్నారని మెహతా వివరించారు. ధర్మాసనం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చట్టబద్ధమైన నిబంధనలపై స్టే విధించడం ద్వారా తీవ్రమైన, కఠినమైన చర్య తీసుకున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కొత్త చట్టంపై పూర్తి స్థాయిలో స్టే విధించలేదని ధర్మాసనం గుర్తు చేసింది. చట్టంలో కొన్ని సానుకూల విషయాలు ఉన్నాయని తాము పేర్కొన్నామని, అందుకే పూర్తి స్థాయిలో స్టే ఉండబోదని స్పష్టం చేసినట్లు ధర్మాసనం పేర్కొంది. అయితే మే 5 వరకూ ఇప్పుడు ఉన్న పరిస్థితి మారకూడదనే తాము కోరుకున్నామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఇస్లాం స్వీకరించినప్పటికీ ఐదు సంవత్సరా లు పూర్తయ్యేవరకూ వారికి ముస్లిం వక్ఫ్ లో చోటు ఇవ్వకుండా నిరోధిస్తూ చట్టంలో ఉన్న మరో వివాదాస్పద నిబంధనను కూడా ధర్మాసనం ఈ సందర్భంగా ప్రస్తావించింది. వక్ఫ్ చట్టం పై దేశవ్యాప్తంగా భారీ ఎత్తున విరసనలు వ్యక్తమయ్యాయి. గతవారం పశ్చిమ బెంగాల్ లో హింసాకాండకు దారితీసింది. బెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలో జరిగిన దౌర్జన్య కాండలో ముగ్గురు చనిపోయారు. వందలాది మంది గాయపడ్డారు.

## విచారణ పూర్తయ్యే వరకు
# నియామకాలు వద్దు

- గ్రూప్-1పై హైకోర్టు ఆదేశం సర్టిఫికెట్ల
- వెరిఫికేషన్ కొనసాగించవచ్చునని స్పష్టీకరణ
- మూల్యాంకనాన్ని సవాల్ చేస్తూ దాఖలైన
- పిటిషన్‌పై హైకోర్టు ఉత్తర్వులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రా ష్ట్రంలో నిర్వహించిన గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ పూర్తి అయ్యే వరకు గ్రూప్-1కు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని అధికారులకు ఆదేశించింది. అయితే ఎంపికైన అభ్యర్థుల స ర్టిఫికెట్ వెరిఫికేషన్ మాత్రం కొనసాగించొచ్చని ధర్మాసనం వెల్లడించింది. పోస్టింగ్‌లు మాత్రం తుది తీర్పు వెలువడేవరకూ ఇవ్వొద్దని క్లియర్‌గా స్పష్టం చేసింది. కాగా, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాయంలో గ్రూప్-1 పరీక్ష ప్రశ్నాపత్రం లీకవడంతో రద్దయింది. తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రూప్-1 పరీక్షను మళ్లీ నిర్వహించింది. అయితే పరీక్షను వాయిదా వేయాలని కొందరు అభ్యర్థులు డిమాండ్ చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా పరీక్ష నిర్వహించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

మిగతా 9లో..

# తెలంగాణకు జపాన్ దిగ్గజ కంపెనీ మారుబెనీ

- మారుబెని భారీ పెట్టుబడి
- సిఎం జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం
- ఫ్యూచర్ సిటీలో రూ. వెయ్యి కోట్లతో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మారుబెని కంపెనీ
- సంసిద్ధత లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సిఎం సమక్షంలో ఒప్పందం
- జైకా ఉన్నతస్థాయి ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ
- మెట్రోరైల్ రెండోదశకు రూ.11,693కోట్ల రుణం ఇవ్వాలని వినతి
- మూసీ పునరుజ్జీవనం, ట్రిపుల్ ఆర్, ఒఆర్ఆర్ రేడియల్ రోడ్లకు ఆర్థిక సాయంఅందించాలని విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రము ఖ జపాన్ కంపెనీ మారుబెనీ ముం దుకొచ్చింది. సిఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే ఈ కీలకమైన పెట్టుబడుల ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో సుమారు రూ. 1,000 కోట్ల పెట్టుబడితో ఇండస్ట్రీయల్ పార్కును ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తం గా 65 దేశాల్లో 410కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోం ది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యు త్, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాల్లో ఈ కం పెనీ వ్యాపారాలు చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మారుబెనీ కంపెనీలో 50వేల మంది పని చేస్తున్నారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పె ట్టుబడును ఆకర్షించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డిని గురువారం కలుసుకున్నారు. ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై వారు చర్చించి ఈ ఒప్పందం చేసుకున్నారు.

**30 వేల ఉద్యోగాలు :** ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుతో జపాన్‌తో పాటు వివిధ దేశాల కంపెనీల ద్వారా దాదాపు రూ.5 వేల కోట్ల పెట్టుబడులు రావచ్చన్న అంచనా ఉంది. మారుబెనీ కంపెనీ దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ జనరేషన్ ఇండస్ట్రీయల్ పార్కును అభివృ ద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుపై లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, మారుబెనీ కంపెనీ ప్రతినిధులు ఒప్పందం చేసుకున్నారు. జపాన్ పరిశ్రమలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి చేయనున్నారు.

**ఏరోస్పేస్, డిఫెన్స్ :** మారుబేని ఇండస్ట్రీయల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెట్టనుంది. అధునాతన

మిగతా 9లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
18-04-2025



## బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభను జయప్రదం చేయండి

### బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించు బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత దుర్గం చిన్నయ్య కోరారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రజతోత్సవ మహాసభకు బెల్లంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, పట్టణ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్, బెల్లంపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, సోషల్ మీడియా,మహిళ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని షీ టీం సభ్యులు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సత్యం కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులకు షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలపాలని సూచించారు. ఈసందర్భంగా వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పిస్తూ, మహిళలు ఎదైనా సమస్య వస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచార అందజేయడం ద్వారా ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు. ఆకతాయిల నుండి మరీ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలంటే షీ టీం నెంబర్ 6303923700 ను సంప్రదించాలని, అత్యవసర సమయంలో డల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ యాజమాన్యం, షీ టీం సభ్యులు, శ్రావణ్, జ్యోతి, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపిన వాకర్స్ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని పాత బస్టాండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని అడిగిన వెంటనే, అతి తక్కువ సమయంలో పట్టణంలోని పాత బస్టాండ్ మిని ట్యాంక్ బండ్ పై గల సమస్యలు పరిష్కరించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి లకు పాత బస్టాండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ప్రకటనలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ పైన సీసీ కెమెరాలు అమర్చడంతో పాటు గతంలో ట్యాంక్ బండ్ ను సందర్శించి ట్యాంక్ బండ్ సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ మేరకు పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజాలింగు కు జారీ చేసిన ఆదేశాల మేరకు మినీ ట్యాంక్ బండ్ పై వాకర్స్ కు అడ్డంగా ఉన్న పెద్ద పెద్ద తుమ్మ చెట్లను తొలగించి, శుభ్రం చేయడం జరిగిందని, అదేవిధంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సెక్యూరిటీ సైతం ఏర్పాటు చేశారన్నారు. దీంతోపాటు పెద్ద మొత్తంలో ట్యాంక్ బండ్ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సమస్యలు పరిష్కరించిన ఎంపీ, ఎమ్మెల్యేలకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లాలోని కన్నెపల్లి ఎస్ఐ గంగారం తెలిపారు.గురువారం కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నకిలీ విత్తనాలు కలవనే విశ్వసనీయ సమాచారం మేరకు వెంకటాపూర్ గ్రామంలోని పలువురు అనుమానిత ఇండ్లను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ,నకిలీ విత్తనాలు వాడటం వల్ల భూమి సారవంతం కోల్పోయి,రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు.దీని ప్రభావం పర్యావరణం పై చూపే అవకాశం సైతం కలదన్నారు.ఈ గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు సైతం వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మడం గాని,కొనడం గాని చేయకూడదని,ఆ విధంగా గ్రామంలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే,పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి, గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, ధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు.పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు .భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారు.



భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలన్నారు. అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు.సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన ప్పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్,మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టంలో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా,సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు. గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి రాబోవు రోజుల్లో పట్టాదారు పాస్ పుస్తకంలో కూడా మ్యాప్ పొందుపరచడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ చట్టంలో లేని విధంగా భూ భారతి చట్టంలో నియమాలు ఉన్నవని ఆయన తెలిపారు. రైతులకు ఈ చట్టం ద్వారా మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా భూ భారతి చట్టం ను ప్రదర్శించి అవగాహన కలిగించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే.వీర బ్రహ్మచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు గణేష్, కృష్ణవేణి, ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నరసింహామూర్తి, తహసిల్దార్లు సైదులు, సునీల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.




## పని వేళలు మార్పులో వివక్ష తగదు.. పని వేళలు మార్చాలని 9 నుంచి నిరసన



### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత, ఉక్కపోతల దృష్ట్యా కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చడంలో సింగరేణి అధికారులు వివక్ష చూపడం సరికాదని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు)రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఏరియాలోని రామకృష్ణాపూర్ ఏ జోన్ లో యూనియన్ డివిజన్ అధ్యక్షుడు గంధం రవి అధ్యక్షతన సివిక్ కాంట్రాక్ట్ కార్మికుల ద్వార సమావేశం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ వేసవి ఉపశమన చర్యల్లో భాగంగా ఓఆర్ఎస్,మజ్జిగ ప్యాకెట్లు, తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించే విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సివిక్ కాంటాక్ట్ కార్మికులు అధికారుల,పర్మినెంట్ కార్మికుల కాలనీలను నిత్యం శుభ్రం చేయడంలో కీలక పాత్ర వ్యవహరిస్తున్న, ఆ కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలను కాపాడడంలో మాత్రం అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కార్మికులు ఎండ వేడికి డిహైడ్రేషన్ బారిన పడుతూ,అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కొత్తగూడెంతో పాటు ఇతర ఏరియాలలో కాంట్రాక్ట్ కార్మికుల పని వేళలు మార్చి,ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లను అందిస్తున్నప్పటికీ ఏరియాలో మాత్రం అధికారులు అమలు చేయడంలో వివక్షను చూపిస్తున్నారని ఆరోపించారు.కొత్తగూడెం తో పాటు ఇతర ఏరియాలలో అమలు చేసినప్పుడు ఇక్కడి అధికారులు ఎందుకు అమలు చేయడం లేదని, ఏరియాకు ఒక విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని సూచించారు. వెంటనే అధికారులు స్పందించి, సివిక్, ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చి, కాంట్రాక్టు కార్మికులందరికీ ఓఆర్ఎస్,మజ్జిగ ప్యాకెట్లను,పని స్థలాలలో త్రాగడానికి చల్లని మంచినీటిని సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 19 నుంచి నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పిల్లల రవీందర్,రాజేందర్, వెంకటేశ్వరరావు,అరుణ్,లక్ష్మీ, శారద లు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

### రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-


ఎల్ఆర్ఎస్-2020 పథకంలో భాగంగా లే-అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం అందిన దరఖాస్తులకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ తో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో ఎల్ఆర్ఎస్ రుసుము వసూలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి కిషోర్ మాట్లాడుతూ, ఎల్ఆర్ఎస్-2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు ఏప్రిల్ 30 లోగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ అందజేయాలని తెలిపారు. ప్రక్రియ నిర్వహణలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు రుసుము వసూలుపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఆర్ఎస్-2020 పథకంలో భాగంగా చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారుల నుండి ఎల్ఆర్ఎస్ రుసుము వసూలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏప్రిల్ 30 వరకు రుసుము పూర్తి స్థాయిలో చెల్లించే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, రుసుము వసూలు ప్రక్రియను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక విద్యుత్,ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని గ్రామానికి చెందిన తలారి లక్ష్మీనారాయణ కు రూ.42,5 00, వడ్డెబోయిన నాగమణికి రూ.22,500, గడ్డం నాగమ్మకి రూ.30,000 వేల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ కే అబ్దుల్ మజీద్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు , ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు తోటకూరి ప్రగతి,సట్టు వెంకటేశ్వర్లు,మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనం చిన్నప్ప, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్ కే పాషా, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, సీతంపేట మాజీ సర్పంచ్ నారపోగు కొండల్ రావు, సీనియర్ మైనార్టీ నాయకులు ఎస్కే కాసిం, నాగిలిగొండ మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, లచ్చగూడెం మాజీ సర్పంచ్ గొడుగు రమేష్, నాగులవంచ సొసైటీ నెంబర్ శ్రీనివాసరావు, తిమ్మినేనిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్,ఇటుకురాళ్ళ లెనిన్, బండి పూర్ణచంద్రరావు, దేవాలయ కమిటీ నంబర్స్ దేశబోయిన వెంకటేశ్వర్లు, కొమ్మిని రామారావు, చెరుకుపల్లి రాంబాబు,లగడపాటి సాయి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసినారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బిఆర్ఎస్ రజతోత్సవ మహా సభను విజయవంతం చేయండి

**పట్టణంలో ముమ్మరంగా ప్రచారం**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–
బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించూ బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ కోరారు. మహాసభ విజయవంతానికి బిఆర్ఎస్ శ్రేణులు నిర్వహిస్తున్న ముమ్మర ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 4వ వార్డు ప్రాణహిత కాలనీలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశానుసారం చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్ నేతృత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు చెన్నూరు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ తోట సురేందర్, యువజన నాయకుడు బట్టు రాజ్ కుమార్, వార్డ్ అధ్యక్షుడు సట్టు పోషం, టీబీజీకేఎస్ కేంద్ర కమిటీ నాయకుడు ఓ రాజశేఖర్, పార్టీ నాయకులు బండారు సూరిబాబు, మద్ది శంకర్, పంజాల ఈశ్వర్, బర్ల సదానందం, తోట రాజిరెడ్డి, కోరబోయిన లక్ష్మణ్, కూడల తిరుపతి, బబ్బర మల్లేష్, శివ నాయక్, పూసల ఓదెలు, మోగురం శ్రీనివాస్, శేఖర్ యాదవ్, తొగరి లింగమూర్తి, ఎండి ముస్తఫా, అందె శ్రీకాంత్, పంబాల రవి, నరసయ్య, మహిళా నాయకురాలు అక్కం సత్యవతి, పోషక్క, సకీనా భీ, అంజలి, సునీత, సోషల్ మీడియా ఇంచార్జ్ సీపెల్లి సాగర్, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా, మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల ప్రవేశ పరీక్షల్లో సీటు సాధించిన బన్న మృదుల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–



తెలంగాణ గురుకుల 2025 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లాలోని కాసీపేట మండల కేంద్రానికి చెందిన బన్న మృదుల్ మొదటి విడత ఫలితాలలోనే బెల్లంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో సీటు సాధించాడు. కాసీపేట గ్రామానికి చెందిన బన్న సంపత్ కుమార్, సంధ్య ల రెండవ కుమారుడైన మృదుల్, కాసీపేట మండల కేంద్రంలోని విస్డమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రెండవ తరగతి వరకు విద్యను అభ్యసించి, 3,4 తరగతులను అక్షర ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివాడు. టీజీ సెట్– 2025లో సీటు సాధించడంతో మృదుల్ ను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు అభినందించారు.

# బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కోతులకు పండ్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–
జిల్లాలోని బెల్లంపల్లి ప్రసిద్ధి క్షేత్రమైన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అడవి ప్రాంతంలోని కోతులకు గురువారం బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, దాతలు పోతురాజుల తిరుపతి, పండ్ల దుకాణం యజమాని కోట వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ ల సహకారంతో బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అటవీ ప్రాంతంలో కోతులకు పలు రకాల పండ్లను ట్రస్ట్ ఆధ్వర్యంలో వాటి వద్దకే తీసుకువెళ్లి, ఆహారంగా మూగజీవాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ పుణ్యకార్యానికి సహకరించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ బొద్దున సతీష్, దాతలు పోతురాజుల తిరుపతి, సేవకులు అనిల్, ఉషారాణి, శ్రావణి, శ్రీనిధి, మోక్షిత్ లు పాల్గొన్నారు.

# పాత బకాయిలు పూర్తి చేసి బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–
జిల్లాలో 2024–25 యాసంగి వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, రైస్ మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి, బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు.గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ,ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు కనీస మద్దతు ధరతో వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న బియ్యంకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. బాయిల్డ్ రైస్ మిల్లర్లకు గతంలో కేటాయించిన వరిధాన్యం లక్ష్యాలకు సంబంధించి, పాత బకాయిలు లేకుండా పూర్తి చేయాలని, బ్యాంక్ గ్యారంటీలు వెంటనే ఇవ్వాలని, లేని పక్షంలో ఈ సీజన్ లో ధాన్యం కేటాయించడం జరుగదని స్పష్టం చేశారు. ధాన్యం దిగుమతి ఎలాంటి కోతలు లేకుండా చేయాలని తెలిపారు. రైతులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్ కలెక్టర్..

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
బోధన్ మండలంలోని పెంట కూర్ద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, విద్యార్థుల హాజరుకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తీసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎండ్ లైన్ పరీక్షల పేపర్లును పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.



# వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ప్రతి

**చెన్నూరు ఏడిఏ బానోతు ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–



రైతులు వరి పంట కోతలు జరిపేటప్పుడు, కోతల అనంతరం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అప్పుడే మాత్రమే మద్దతు ధర లభిస్తుందని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ బానోతు ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మండలంలోని సారంగపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు వారి పొలంలో బాగా ఆరిన తర్వాత మాత్రమే కోతలు చేపట్టాలని, వరి ఆకులు పూర్తిస్థాయి పసుపు, ఎరుపు రంగు కలగలిపిన రంగులోకి మారినప్పుడే బాగా ఆరినట్లుగా గుర్తించి, కోతులు చేపట్టాలని సూచించారు. పంట కోత కోయు సమయంలో గింజలో తేమ శాతం కేవలం 14 నుండి 17 శాతం మాత్రమే ఉండునట్లు చూసుకోవాలని, హార్వెస్టర్ యంత్రం బ్లోయర్ పంక వేగం 18 నుంచి 20 ఆర్పిఎం ఉ ఒడునట్లైతే తాలు,తప్ప, పొల్లు లేని నాణ్యమైన ధాన్యాన్ని పొందవచ్చునని, అప్పుడు మాత్రమే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందే రైతు ఏఈఓ వద్ద పంట సాగు వివరాలు పోల్చి చూసుకోవాలని, సరిపడా వివరాలు కొనుగోలు కేంద్రం వద్ద అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు కనకరాజు, ముత్యం తిరుపతి, రైతులు ఫిరోజ్, రాయమల్లు, లింగారెడ్డి, గౌస్ లు పాల్గొన్నారు.

# 447 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు




టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్.

మాక్లూర్, దుర్గనగర్ గ్రామాలలో 447 పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశు వైద్య డాక్టర్ ఉమామసహెర్, డాక్టర్ కిరణ్ దేశ్ పాండే వేశారు.బుధవారం కృష్ణనగర్ లో, పశు వైద్య పశువర్ధకశాఖ జిల్లా అధికారి రోహిత్ రెడ్డి సహాయక సంచాలకులు (టెక్నీకల్) డాక్టర్ గంగాధరయ్య మరియు మండల పశు వైద్యాడాక్టర్ లు ఉమామ సహెర్, డాక్టర్ కిరణ్ దేశ్ పాండే ఆధ్వర్యంలో, పశువుల గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భముగా అధికారులు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్రప్రభుత్వశమన్వయంతో, 16.04 2025 నుండి 15. 05 2025 వరకు ఈ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని, పశువులు కలిగిన ప్రతిఒకరు ఈ గాలికుంటు నివారణతికాలు పశువులకు వేయించాలని అన్నారు.ఈ వ్యాది సోకినపశువులు విపరీతమైన జ్వరంతో నోటిద్వారా సొల్లు కారుతూ,కాలు గిట్టాలమధ్య, నీటిలో పుండ్లు ఏర్పాడుతాయని తెలియజేశారు. దీనివలన పాల ఉత్పత్తి తగ్గుతుందని తెలియజేశారు.మాక్లూర్ దుర్గానగర్ లో టీకాల కార్యక్రమంలో పశువైద్య డాక్టర్ లు ఉమామసహెర్ , కిరణ్ దేశ్ పాండే,పాషా వి ఎ.వినిత వియల్ ఓ, కళ్యాని , శ్యామల,గంగాధర్, పుష్ప లక్ష్మి, పాడి రైతులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఫైనాన్స్‌లపై ప్రత్యేక పోలీసుల దాడి..

- ఫైనాన్స్‌లకు సంబంధించిన పత్రాలు స్వాధీనం
- అక్రమ వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవు
- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్
ప్రజల వద్ద అధిక వడ్డీలు వసూలు చేస్తూ ఆస్తుల పత్రాలను మాడిగేజ్ చేసుకొని ఫైనాన్సులు ఇస్తున్న పలు ఫైనాన్సులపై గురువారం ప్రత్యేక పోలీసులు ఏసీపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలో రిజిస్ట్రేషన్లు లేకుండా జీరో ఫైనాన్సులు నడుపుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో పట్టణంలోని 8 ఫైనాన్స్ ల వద్ద నుండి మాడిగేజ్ పత్రాలు, ఫైనాన్సు ఇచ్చిన రసీదులు స్వాధీనం చేసుకొని ఫైనాన్స్ యజమానులను విచారించారు. అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఫైనాన్స్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హెచ్చరించారు.

# మాజీ కౌన్సిలర్‌ను సన్మానించిన వీడీసీ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శరత్ రెడ్డిని సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం తూము శరత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వీడీసీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారి ఆధ్వర్యంలో పట్టణంలోని శరత్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ కార్యదర్శి బీర్కూర్ శంకర్, కోశాధికారి గమరపేట శ్రీను, సహాయ కార్యదర్శులు సంగ్రామ్, పోశెట్టి,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పిట్ల సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్,నాయకులు రాములు,విష్ణువర్ధన్ ,వైద్య బీర్కూర్ అజయ్,అక్షయ్ పటేల్ తదితరులు ఉన్నారు.

# రుణాలపై రైతులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా రైతులకు అందించే సౌకర్యాల పై బోధన్ మండలం పెగడపల్లి గ్రామం రైతులకు అవగాహన కల్పించారు .పెంట కలన్ అధ్యక్షులు రాజిరెడ్డి అధ్యక్షతన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.కేంద్ర సహకార బ్యాంక్ మేనేజర్ లక్ష్మీ రైతులకు రుణాల పై అవగాహన కల్పించారు. కర్షక మిత్ర,గృహరుణాలు గ్రామీణ ప్రాంతాల్లో 25 లక్షల వరకు, పట్టణ ప్రాంతాల్లో 40 లక్షలు, స్వదేశీ విద్య, విదేశీ విద్య కొరకు రుణాలు అందిస్తామన్నారు. బంగారు ఆభర ణలపై రుణాలు, డిపాజిట్స్ పై వడ్డీ రేటు గురించి రైతులకు వివరించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక పక్వాడ

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ పట్టణంలోని ద్యాకం గల్లి అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లోకేశ్వరి,పార్వతి,స్వరూప రాణి,ఇందిరా పోషకాహారం గురించి పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు.గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, చిరు ధాన్యాలు, పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరు కూడా ఆకుకూరలు చిరు ధాన్యాలను వాడడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని తెలియజేశారు.పిల్లలకు బయట జంక్ ఫుడ్ పెట్టొద్దని ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం మాత్రమే పెట్టాలని సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
18-04-2025
4

# 275 మంది దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నాం

**స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల, అంధుల ప్రత్యేక పాఠశాలలకు సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తుందని, వారి సహకారంతో 275 మంది దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నామని స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూర్య సిద్దయ్య అన్నారు. గురువారం రోజు స్థానిక మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాల, అందుల ప్రత్యేక పాఠశాలల పిల్లల తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల, అంధుల ప్రత్యేక పాఠశాలలకు సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం నిధులను సమకూరుస్తుందని, వారి సహకారంతో 275 మంది దివ్యాంగులకు ప్రత్యేక విద్యను అందిస్తున్నామని ఆయన తెలిపారు. మానసిక దివ్యాంగుల కోసం కేంద్ర ప్రభుత్వం నిరామయ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని ప్రవేశ పెట్టిందని దీని ద్వారా మానసిక వికలాంగులు వారి చికిత్స కొరకు హెచ్చించిన వ్యయాన్ని తిరిగి పొందవచ్చు నని తెలిపారు. మానసిక వికలాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలుగుతున్నారని తెలిపారు. అదేవిధంగా అంధుల ప్రత్యేక పాఠశాలలో విద్యార్థులు సాంస్కృతిక రంగంలో ఆటల పోటీల్లో,సైన్స్ ప్రదర్శనలో మంచి ప్రతిభ చూపిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర విద్యాశాఖ ద్వారా అంధుల పాఠశాల గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక విక లాంగుల పిల్లల తల్లిదండ్రులు అంధుల పాఠశాల పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి,మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరి,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవి ఉష్ణోగ్రతతో ట్రాఫిక్ సిబ్బంది ప్రజలు అపస్మారక పరిస్థితులను ఎదుర్కొంటున్నారు

**ట్రాఫిక్ ఏసిపి నారాయణ, రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎండాకాలంలో అధిక ఉష్ణోగ్రతతో ప్రజలు తోపాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది అపస్మారక పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ట్రాఫిక్ ఏ.సి.పి నారాయణ, రోటరీ క్లబ్ జేమ్స్ నిజామాబాద్ అధ్యక్షులు పద్మ శ్రీనివాస్ అన్నారు. ఎండ తీవ్రతను తట్టుకునేందుక ట్రాఫిక్ పోలీసులకు హెూమియోపతి మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. నిత్యం అధిక ఉష్ణోగ్రత పెరగడంతో జిల్లా కేంద్రంలోని స్థానిక ఒకటొకటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి డాక్టర్ పద్మజా కులకర్ణి, డాక్టర్ అనంత్ కులకర్ణి ఉచితంగా హెూమియోపతి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి నారాయణ, రోటరీ క్లబ్ జెన్స్ అధ్యక్షుడు పద్మ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎండలు ఈ సంవత్సరం అధికంగా ఉండడంతో ప్రజలు ఇటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఎండ తాకిడికి అపస్మారక పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అధిక ఉష్ణోగ్రత తీవ్రతను అధిగమించేందుకు ట్రాఫిక్ సిబ్బందికి మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ పద్మజా కులకర్ణి, డాక్టర్ అనంత కులకర్ణి పేర్కొన్నారు. ముందు చూపుతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో తాము హెూమియోపతి మందుల వాడకాన్ని ఉచితంగా పంపిణీ చేస్తూ సన్ స్ట్రోక్ బారినప పడకుండా ఉండేందుకు సుమారు 150 మంది పోలీస్ సిబ్బందికి మందుల పంపిణీ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. సమాజసేవ దృక్పధంగా గత 28 సంవత్సరాలుగా సప్తగిరి క్లినిక్స్ పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకొని తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ జేమ్స్ వారికి డాక్టర్లకు ట్రాఫిక్ ఏసిపి నారాయణ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మెంబర్స్ రంజిత్ సింగ్ ఠాకూర్, సూర్య ప్రకాష్, బంగారి వీరబ్రహ్మం, గంజి రమేష్, వేముల చక్రధర్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలి.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ కార్మిక శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు కోటగిరి మండలం రానంపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శాంత బోధన్ సబ్ కలెక్టర్ కు కార్మిక శాఖ అధికారి వ్యవహార శైలిపై ఫిర్యాదు చేశారు. శాంత భర్త పేరుపై వీరేశం లేబర్ కార్డు కలిగి ఉన్నారు. కుమార్తె వివాహం కావడంతో కార్మిక శాఖ అందించే సహాయం కోసం శాంతి కార్మిక శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు చేసుకుని పదమూడు నెలల గడిచినప్పటికీ కార్మిక శాఖ అధికారి కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్మిక శాఖ అధికారి వ్యవహార శైలి పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ బి విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమంగా ఛార్జ్ షీట్ బీజేపీ కుట్ర

**రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్తా - నిజామాబాద్ సిటీ





కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం అక్రమంగా ఈడీ కేసులు పెట్టి చార్జిషీట్ నమోదు చేసినందుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ జావిద్ అక్రమ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటూ వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తూ పరిపాలన చేస్తున్నాడని, అదేవిధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనాన్ని బయటకు తీసి ప్రతి పేద వాడిని ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశాడని, రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నాడని వీటన్నింటి పైన రాహుల్ గాంధీ ప్రజాక్షేత్రంలో గానీ పార్లమెంటులో గాని ఎల్లప్పుడు బిజెపిని ప్రశ్నిస్తూనే ఉన్నాడని కుట్రపూరితంగా రాహుల్ గాంధీ ప్రశ్నించే గొంతుకను కట్టివేయాలని అక్రమంగా ఈడీ కేసులు పెట్టించి చార్జిషీట్ నమోదు చేయడం జరిగిందని ఉన్నారు. ఇది కేవలం బిజెపి కుట్రపూరిత చర్యకు నిదర్శనమని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం ఒకపక్క రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తూనే మరో ప్రక్క పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ గారిని అవమానించడం జరిగిందని, ప్రధానిగా నరేంద్ర మోడీ ఏ చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన అన్నారు. బిజెపి చేస్తున్న అప్రజా స్వామిక పనుల వల్లనే పార్లమెంటు ఎన్నికల్లో సీట్లు తగ్గడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో బిజెపి ఓటమిపాలు అవ్వడం కచ్చితంగా జరుగుతుందని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రధానిగా రాహుల్ గాంధీ దేశాన్ని ముందుకు తీసుకు వెళ్తారని, బిజెపి చేస్తున్న కుట్రపూరిత చర్యలు ఇకనైనా మానుకోవాలని లేని పక్షాన దేశ ప్రజలంతా తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని వేణు రాజేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుమన్, మాజీ కార్పొరేటర్ రాజేంద్రప్రసాద్, బంటు బలరాం, మహిళా కాంగ్రెస్ నగర అధ్యక్షులు రేవతి, ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అపర్ణ, మల్లిక సీనియర్ నాయకురాలు పూల ఉష, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బింగి మధుసూదన్, డిసిసి డెలిగేట్ లవంగ ప్రమోద్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు రాజ్ గగన్, కౌశిక్, హరీష్, మలేక బేగం, ఆడే ప్రవీణ్ కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలి

- విశ్రాంత ఉద్యోగులు సమాజసేవలో భాగస్వాములు కావాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సీనియర్ సిటిజన్స్ తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. సుభాష్ నగర్ లోని పాత స్టెప్ కార్యాలయ ప్రాంగణం లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన అనంతరం అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ శాఖలలో పని చేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్స్ అందరు వారి అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని అన్నారు. విశ్రాంత ఉద్యోగులు గుర్నాల సరోజినమ్మను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వారు చేస్తున్న సేవ కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బినిఫిట్స్ ఇతర సమస్యలను అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే విశ్రాంత ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం కొరకు యోగ కేంద్రం, లైబ్రరీ ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు సమకూర్చేల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేసిన సంఘం భవనం ఉపయోగానికి ధన్పాల్ లక్ష్మి, భాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వంద కుర్చీలు అందచేశారు. అనంతరం పలువురిని సన్మానించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్ హందన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, దశరథ్, డిప్యూటీ డైరెక్టర్ ట్రెజరరీ శాఖ, మహిళా, శిశు సంక్షేమ, వయో వృద్ధుల శాఖ జిల్లా అధికారిణి రసూల్ బి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. కృష్ణమూర్తి, టీజీవో జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస ఆంజనేయులు, చిట్టి నారాయణరెడ్డి, ఆల్ పెన్స్ నర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌ను సందర్శించిన డీ.ఎం.ఈ

- సౌకర్యాల కల్పనపై కలెక్టర్ తో చర్చించిన అధికారులు
- ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆదేశించిన వైద్యారోగ్య శాఖ మంత్రి, ప్రభుత్వ సలహాదారు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని డీ.ఎం.ఈ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర కుమార్ నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం గురువారం సందర్శించింది. డీఎంఈతో పాటు రాష్ట్ర ఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజినీర్ దేవేందర్ ఇతర అధికారులు ఆసుపత్రికి చేరుకుని నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి క్షేత్ర పర్యటనలో ఉన్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తో గూగుల్ మీట్ ద్వారా సంప్రదించి చర్చించారు. నిజామాబాద్ జీజీహెచ్ పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలు హైదరాబాద్ లో ఉన్నత స్థాయి సమీక్ష జరిపిన సందర్భంగా వారి ఆదేశాల మేరకు డీ.ఎం.ఈ నేతృత్వంలోని బృందం జీజీహెచ్ ను సందర్శించిందని అధికారులు వెల్లడించారు. సాధారణ ప్రసవాల సంఖ్య తగ్గిపోవడం, మెడికల్ కళాశాలకు అనుబంధంగా కొనసాగుతూ ఆయా విభాగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నప్పటికీ పలు అత్యవసర కేసులను హైదరాబాద్ లోని నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు పంపిస్తుండడం వంటి లోటుపాట్లను ఉన్నత స్థాయి సమీక్ష సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డీ.ఎం.ఈ ఇతర అధికారుల దృష్టికి తెచ్చారు. ఆసుపత్రిలో వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చేందుకు, అత్యవసరంగా మరమ్మతు పనులు చేపట్టాల్సిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ సలహాదారు సమీక్షలో ప్రస్తావిస్తూ ప్రత్యేక చొరవ చూపారు. వీరి ఆదేశాల మేరకు రాష్ట్ర అధికారుల బృందం గురువారం జీజీహెచ్ లో వివిధ విభాగాలను సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. మరమ్మతు పనుల కోసం మంజూరైన నిధులు, వాటిని వెచ్చిస్తూ చేపట్టిన పనుల పురోగతి, పెండింగ్ పనుల గురించి కూడా వివరాలు సేకరించారు. ఇంకనూ ఆయా విభాగాలలో ఆధునికీకరణ పనులు చేపట్టాల్సి ఉన్న వాటి గురించి, ఆసుపత్రి నిర్వహణను మరింతగా మెరుగుపర్చేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ తో చర్చించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బీగాల పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బీగాల పుట్టినరోజు వేడుకలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు సిర్ప రాజు ఆధ్వర్యంలో మాజి ఎమ్మెల్యే గణేష్ బిగాల జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్లో, స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిఆర్ఎస్ నాయకులు విట్టల్ దాదా ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కులో మతిన్, ఇమ్రాన్ షహజాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు గాండ్ల లింగం, నర్సింగరావు, సుదం రవిచందర్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. యువజన విభాగం ఆధ్వర్యంలో డీలోడ్ ఆకాష్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద లకు ఒక్కొక్కరికి 25 కిలోల రైస్ బ్యాగ్ తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నీలగిరి రాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల బాలసధనలో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందజేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు చింతకాయల రాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాల సదాన్ లో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమంతో పాటు శిశు సంరక్షణ విభాగంలో పిల్లలకి న్యూట్రిషన్ సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, దండు శేఖర్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, దాత్రిక పరమేష్, కరిపే రాజు, గాండ్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న జిల్లా జడ్జికి వీడ్కోలు పలికిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా జడ్జిగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా వీడ్కోలు పలికారు. గురువారం సాయంత్రం జిల్లా కోర్టు భవన సముదాయంలోని ఛాంబర్ లో జిల్లా జడ్జిని కలిసిన కలెక్టర్, ఆమెకు పూల బొకేను అందించి, జ్ఞాపికను బహూకరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తావిస్తూ అభినందనలు తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున విశేష తోడ్పాటును అందించారని సెషన్స్ జడ్జి సునీత కుంచాల కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి 'భూ భారతి' చట్టం దోహదం

## అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి, మోర్తాడ్ మండల కేంద్రాలతో పాటు, ఏర్గట్ల మండలం బట్టాపూర్ లో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూభారతి చట్టంపై, అందులోని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకోవాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, భూ సమస్యలు, లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశాలు చేరిస్తే బాగుంటుందనే దానిపై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని కొండాపూర్, భవానీపేట్ మరియు భవానీపేట్ హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు క్రింది తరగతుల విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కలమషం లేని స్నేహానికి అపురూపం బాల్యం విద్యా అని అన్నారు. ఈ సందర్భంగా సమావేశనికి హాజరు అయినా సీఆర్పీ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు అని విద్యార్థులకు బాల్యం అనేది అమూల్యమైనదని, విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నత స్థాయికి ఎదగలని అన్నారు. ఎట్టి పరిస్థితిలో బడి మధ్యలో మనరాదు అని ప్రభుత్వం కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్య నేర్పిన గురువులకు జన్మనిచ్చిన అమ్మానాన్నకి పేరు తెచ్చే విధంగా ఉన్నత చదువులు చదువుతామన్నారు. ఇన్ని రోజులు ఆదరించిన గురువులకు కృతజ్ఞతలు తెలిపి అనంతరం ఆటల పాటలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుల, గోవర్ధన్ లాల్, హరీష్ ఉపాధ్యాయులు రమేష్, ప్రశాంత్ గౌడ్, రాజేశ్వరి, భూపతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడలో బేతలస్వామి జతర సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆద్యర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. చలివేంద్రం ఎర్పాటు నేటితో 15 సంవత్సరాలు విజవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రమేష్ యాదవ్ ,కాశీనాథ్,మంజూర్, దామోదర్, రాము, అశోక్, భాస్కర్, అరవింద్, నాగరాజు, సురేష్, పవన్, సుధాకర్,గొల్ల నరేందర్,శంకర్, చాంద్‌పాష పాల్గొన్నారు.

# ఆత్మీయతను మూటగట్టుకుని వెళుతున్న న్యాయవాదుల సహకారం వెలలేనిది

- పౌరసమాజ తోడ్పాటు మరువలేనిది
- కార్యనిర్వాహక వ్యవస్థలు వెన్నంటి నడిచాయి
- వీడ్కోలు సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్



మూడున్నరేళ్ళ పదవి కాలంలో న్యాయాన్ని న్యాయార్థులకు అందించడంలో న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిదని బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయవాదులు, న్యాయమూర్తుల ఉమ్మడి లక్ష్యం కక్షిదారులకు కాలానుగుణంగా న్యాయసేవలు త్వరితగతిన అందించడమేనని ఆమె పేర్కొన్నారు. న్యాయసేవల లక్ష్య సాధనలో అన్ని అడుగులు అటువైపే పడ్డాయని ఆమె వివరించారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించేంత వరకు న్యాయమూర్తులుగా, న్యాయవాదులుగా సమిష్టిగా శ్రమించామని జడ్జి సునీత అన్నారు. సమిష్టి కార్యసాధనలో జిల్లా న్యాయవ్యవస్థ సఫీలికృతం అయిందని, అయిన ఇంకెంతో చేయాల్సింది ఉన్నదని ఆమె అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దైనందిన విధులలో జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు మరువలేనిదని తెలిపారు. వేలాదిమంది మహిళలకు, బాలికలకు ఆత్మరక్షణ కోసం ఇప్పించిన తైక్వాండో శిక్షణ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కించుకోవడం నిజామాబాద్ మహిళలోకపు చైతన్యశీలికి దక్కిన అరుదైన గౌరవం అని ఆమె అభివర్ణించారు. న్యాయసేవ సంస్థ కార్యక్రమాల విజయవంతంలో నిజామాబాద్ పౌరసమాజం సంపూర్ణంగా సహకరించి, ముందుండి నడిపించాయని ఆమె తెలిపారు. సమాజంలోని ప్రజా సమూహాలు అన్ని కలిసి ప్రజా న్యాయపీఠాలు (లోక్ అదాలత్ లు) విజయవంతం కావడానికి చేసిన తోడ్పాటు తోడు, నీడల నిలిచాయని జడ్జి సునీత అన్నారు. న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పౌరసమాజపు కృషి వలన చట్టాల విస్తృత ప్రయోజనాలు ప్రజల దరికి చేరువ చేయగలిగామని ఆమె గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న తాను అందరి ఆత్మీయతను మూట గట్టుకుని వెళుతున్నాని ఆమె తెలిపారు. బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ సమన్వయంతో మెరుగైన న్యాయ ఫలితాలు కక్షిదారులకు అందించడంలో ముందుబాగాన నిలిచామని అన్నారు. బార్ కు బెంచ్ కు మధ్య శ్రీరామవారధిగా నిలుస్తామని బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ మహిళలోకానికి,సామాజిక మార్పుకోసం మూడున్నరేళ్ళ పదవి కాలంలో జిలాజడ్జిగా, నాయసేవ సంస్థ చైర్ పర్సన్ గా పదవులకు వన్నె తెచ్చారని తెలిపారు. అనంతరం మెమెంటో, శాలువతో బదిలీపై వెళుతున్న జిల్లాజడ్జి సునీతకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దిలీప్, సురేష్, సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి, కోశాధికారి నారాయణ దాసు, లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్, న్యాయవాదులు రమాదేవి, ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్, ఆకుల రమేశ్, కృపాకర్ రెడ్డి, జగదీశ్వర్ రావు, కిరణ్ కుమార్ గౌడ్, మాజీ పిపి మధుసూదన్ రావు, టక్కర్ హన్మంత్ రెడ్డి, అజార్ కిషన్ రావు, వి. భాస్కర్, పరుచూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




# జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రానున్న విద్యా సంవత్సరం 2025-26 గాను రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాలల పథకం కొరకు అర్హత గల జూనియర్ కళాశాలల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఎస్సి, ఎస్టి, బిసి, ఈబిసి, దివ్యాంగులు, మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించేందుకు గాను జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలను నూతనంగా ఎంపిక చేసేందుకు రెసిడెన్షియల్ వసతి కలిగిన విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి, పోటీ పరీక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతం కలిగిన రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల 5 సంవత్సరాలకు సంబంధించిన అకడమిక్ ప్రొఫైల్ తో పాటు ఆన్లైన్లో https://telanganaepass.cgg.gov.in వెబ్సైట్ లో తమ కళాశాల ఈ-పాస్ యూజర్ ఐడి, పాస్వర్డ్ తో లాగిన్ అయి, ఏప్రిల్ 30 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఆన్లైన్ ప్రతిని మే 1 లోగా జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. కళాశాల అనుబంధ ధృవీకరణ, భవనం, వసతిగృహ వివరాలు, తరగతి గదులు, భోజనశాల, వసతిగృహ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వివరాలు సమర్పించాలని, కళాశాల అకడమిక్ రికార్డు, ఇంటర్మీడిట్ ఫలితాలలో కళాశాల ఉత్తీర్ణత 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపారు. ఐఐటి, జెఈఈ, ఏఇఇఇ, ఎంసెట్ పోటీ పరీక్షలలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టీ వివరాలు, వారి అనుభవం వివరాలు, కళాశాల ల్యాబ్, గ్రంథాలయ వివరాలు సమర్పించాలన్నారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, పాకెట్ మనీ క్రింద 3 వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# గ్రామపంచాయతీ వర్కర్లకి జీవో 60 ప్రకారం జీతాలు పెంచాలి




టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ సిబ్బందితో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా నాయకులు ఏ. ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ప్రభుత్వం దగ్గర నమోదైన 54 వేల రెండు వందల మంది నమోదు కాని సుమారు 13000 మంది వర్కర్లపై సమగ్రంగా విచారణ జరిపి జీవో 60 నెంబర్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వారి యొక్క కేటగిరీల ప్రకారం జీవో 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, గ్రాట్యూటీ చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎండాకాలంలో ఎండల తీవ్రమైనందున ఉదయం 11 గంటలకు వరకు పని చేయించాలని కార్మికుల సంఖ్యను పెంచాలని మురికి పనులు చేస్తున్న వర్కర్లకు ప్రతినెల శానిటేషన్ వస్తువులు ఇవ్వాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఏప్రిల్ 17వ తేదీన ఈ సమ్మె చేయడం జరిగిందన్నారు. ఈ చట్టాన్ని అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# ఎడపల్లిలో మొరం టిప్పర్ స్వాధీనం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ఎడపల్లి మండలం మీదుగా గురువారం ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు మొరం టిప్పర్ ను ఎడపల్లి పోలీసులు పట్టుకొన్నట్లు ఎడపల్లి ఎస్సైవంశీకృష్ణరెడ్డి తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేని టిప్పర్ ను పట్టుకోవడం జరిగిందని, అనుమతులు లేకుండా ఎవరైనా మొరం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే వడ్డేపల్లి శివారులో మోరం తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేకుండానే మొరం తరలిస్తున్నారని, దీనికి రెవిన్యూ అధికారులు అడ్డుచెప్పడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సెలవు రోజుల్లో సైతం మొరం తరలిస్తున్నా రెవిన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు.




# ఘనంగా బేతాళ స్వామి జాతర..

## బేతాళ స్వామికి ప్రత్యేక పూజలు.. శుక్రవారం కుస్తీ పోటీలు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ కేంద్రంలో గురువారం ఘనంగా బేతాళ స్వామి జాతర నిర్వహించారు. ఉదయం నుండి భేతాళ స్వామి కీ ప్రత్యేక పూజలు చేసిన భక్తులు. గ్రామ ప్రజలు .ఈ జాతరలో ఎడ్లబండ్ల ర్యాలీ ప్రదర్శన కన్నుల విందుగా ప్రజలకు ఆకట్టుంది .ఈ ఎడ్లబండ్ల ర్యాలీకి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వివిధ పార్టీ నాయకులు జెండా ఊపి ప్రారంభించారు . ఎడ్ల బండ్ల అలంకరణ అయోధ్య రాముడి .నెమలి పింగళి రూపంలోని ఎడ్ల బండ్లు చూపరులను ఆకట్టాయి. 8 ఎడ్లబండ్లను ముస్తాబు చేసి ర్యాలీ గా ప్రదర్శన చేసిన రైతులు ఎడ్లబండ్ల ప్రదర్శన రైతులకు బహుమతులు అందించిన గ్రామ కమిటీ సభ్యులు. ఈ బేతల స్వామి జాతరలో రెండో రోజు కుస్తీ పోటీలు నిర్వహించనున్నా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం ఈ భేతాళ స్వామి జాతర ఓ ప్రత్యేకత సంతరించుకుంది . వివిధ గ్రామాలతో పాటు ఇతర జిల్లా ప్రజలు కూడా భేతాళ స్వామి జాతర లో పాల్గొంటారు .వివిధ పార్టీల నాయకులు. గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి

గాంధారి మండలం తిమ్మాపూర్ గ్రామం లో గురువారం ఉదయం అందాజ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి ఇంటి వెనకాల కాలీ స్థలంలో ట్రాక్టర్ కి సంబంధించిన పాత ఇనుప సమానులు పెట్టి ఉండగా వాటిని బిచ్కుంద మండలానికి చెందిన కడమంచి రమేష్ అనే వ్యక్తి దొంగతనానికి ప్రయత్నించగా వెంటనే సప్పుడు రావడంతో దొంగ దొంగ అరవగా, గ్రామస్తులు దొంగ ని పట్టుకొని పోలీస్ స్టేషన్ అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని ఎస్సై ఆంజనేయులు తెలిపారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
18-04-2025


# సీతారామ పంట కాలువల నిర్మాణం కొరకు ప్రజాభిప్రాయ సేకరణ

- రైతుల అభిప్రాయం తెలియజేయాలి
- సీతారామ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండలంలో సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలవ నుండి పంట కాలువలు ఏర్పాటు కొరకు భూసేకరణ చేయడం జరుగుతుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్తిక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోకల గూడెం,గానుగపాడు రావికంపాడు పంచాయతీలలో ఏర్పాటుచేసిన గ్రామసభలలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో పంట కాలువ నిర్మాణం కొరకు సేకరించాల్సిన భూమికి ప్రభుత్వ మార్కెట్ ధరకు నాలుగు రెట్లు అధికంగా రైతులకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ అభిప్రాయాలను తెలియ జేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రస్తుతం ఇస్తున్న ధర కన్నా భూముల ద్వారా అధికంగా ఉండటం వల్ల రైతులకు నష్టపోవలసి వస్తుందని కాబట్టి రైతులకు ఎక్కువ మొత్తంలో చెల్లించాలని అభిప్రాయాన్ని తెలపడంతో రైతుల అభిప్రాయాన్ని ప్రభుత్వం దృష్టికి



తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్ట్ ఇరిగేషన్ డి.ఈ వెంకటే శ్వరరావు, గిర్ధవర్ అక్బర్ బాబా పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, అధికారులు గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవులు చందర్రావు,ఇంజం అప్పారావు,జి.శ్రీనివాస రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు..



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ మాజీ వ్యవసాయ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ వివాహ సందర్భంగా పలువురు ఆశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,బోనకల్ టైమ్స్ ఆఫ్ వార్త రిపోర్టర్ షేక్ బడే మియా,సొసైటీ కార్యదర్శియలముడిశ్రీనివాసరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అంబటి వెంకటేశ్వరరావు,తేలు కుంట్ల శ్రీనివాసరావు, వంకాయలపాటి సత్యనారాయణ, మద్దినేని వెంకటేశ్వరరావు, అంబటి వెంకటి, మునుకుంట్ల సుబ్బారావు, అయినాల నాగేశ్వర రావు, కాంద్ర పిచ్చయ్య,తోటకూర వెంకట నరసయ్య ,ఆలస్యం రవి, ఆలస్యం బసవయ్య, నెల్లూరు రమేష్, అయినా నాగేశ్వరరావు అంబటి లచ్చయ్య, నన్నకఅప్పారావు ,ఆళ్ల పానకాల రావ్, సొసైటీ సిబ్బంది కెనడి , కోలేటి నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల విస్తృత సమావేశం

- వరంగల్ జిల్లా నుంచి రెండు లక్షల మంది హాజరు కావాలి.
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మున్సిపల్ కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వరంగల్ జిల్లాలోని ఎలక తృప్తి లో ఈ నెల 27న జరగనున్న బి.ఆర్.ఎస్ కార్యకర్తల సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 2 లక్షల మంది హాజరు కావాలి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి పరిపాలనలో అనుభవం లేదన్నారు. దీంతో నాడు పరిపాలన చేసిన కేసీఆర్ అద్భుతంగా పరిపాలన చేశాడన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాలేశ్వరం జిల్లాలతో తెలంగాణ ప్రాంతంలోనే వ్యవసాయ భూములకు విపరీతమైన ధరలు పెరిగాయన్నారు. మిషన్ కాకతీయ లో చెరువుల పూడిక తీత తో అద్భుతంగా ఫలితాలు వచ్చేయన్నారు. తెలంగాణలోనే ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందన్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థలు ఎన్నికలు జరిగితే మొత్తం బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తపరిచారు. సర్పంచులు లేకపోవడంతో గ్రామాలలో పరిపాలన కొరవడిందన్నారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి 50వేల మంది సభకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్, రామడుగు



అచ్యుతరావు, కుడితి మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, గుగులోతు అరుణ రాంబాబు, తేజావత్ శారద రవీందర్, ఎస్డి లతీఫ్, మక్సుద్, రేఖ స్రవంతి వెంకన్న, ఊరు గుండా శ్రీనివాస్, పానుగోతు వెంకన్న, తేజావత్ సక్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ పెద్దలు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన బైరు శ్రీను, విజయమ్మ దంపతుల కుమారుడు, కోడలుపెండ్లి సందర్భంగా నూతన వధూవరులను గ్రామ పెద్దలు ఆశీర్వదించారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు అంబటి వెంకటేశ్వరరావు, వెచ్చమంగపతి రావు, మద్దినేని వెంకటేశ్వరరావు, కొండ గోపి,ఆలస్యం బసవయ్య, బైరు వెంకటేశ్వర్లు, ఆలస్యం రవి ,కాసాని బాల కుమార్ గౌడ్ తదితరులున్నారు.

## పైప్ లైన్ లీకేజీలకుమరమ్మతులు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండలం కాచాపూర్‌లో తాగునీటి పైపులకు లీకేజ్ మరమ్మతు చేపట్టినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక తెలిపారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. లీకేజీలు ఎక్కడ ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

## బిబిపేట్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం




టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్ ( బిబిపేట్ )

బిబిపేట్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం వాసవి క్లబ్ బిబిపేట్ నందు ఆర్ వి ఎం హాస్పిటల్ ములుగు వారు బిబిపేట్ వాసవి క్లబ్, వీటి ఠాగూర్ మెమోరియల్ సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్య శిబిరంలో 365 మంది పరీక్ష చేసుకొని, 72 మంది ని వారినిఆర్ వి ఎం హాస్పటల్ కు నేడు వారి ఉచిత బస్సులో ములుగు తీసుకువెళ్లి, రోగులకు కావాల్సిన పరీక్షలు, అవసరమైనచో ఆపరేషన్లను చేసి పంపగలమని ఆర్ వి ఎం నిర్వాహకులు లక్ష్మణ్, సంతోష్, మురళి, గణేష్ లు తెలిపారు. మెగా వైద్య శిబిరంలో వాసవి క్లబ్ బిబిపేట్ అధ్యక్షుడు నాగభూషణం, కోశాధికారి రెడ్డి శెట్టి నాగభూషణం, పెద్ది నాగేశ్వర్, ఎర్రం ప్రసాద్, బచ్చు రామచంద్రం, చంద్రశేఖర్, వాట్సాప్ క్లబ్ అంతర్జాతీయ కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్, ఆర్ వి ఎం సిబ్బందిపాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ప్రగతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అంజన్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో ప్రగతి విద్యా సంస్థలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతివిద్యాసంస్థల కరస్పాండెంట్ అంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయుల పట్ల తల్లిదండ్రుల పట్ల విధేయత కలిగి ఉండాలని వినయం లేని విద్య వృధా అని అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అందించడమే తమ లక్ష్యం అని విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడమే తమ ముందు ఉన్న కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ఉపాధ్యాయినీ ఉ




పాధ్యాయులు రమాకుమారి శాంతి మాధవి శిరీష కిరణ్ కుమారి మాధవి ప్రభాకర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నేషనల్ హెరాల్డ్ కేసులో బిజెపి నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న కక్షపూరిత ధోరణికి వ్యతిరేకంగా ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ పేర్లను ఈడీ చార్జిషీట్ లో నమోదు చేయడాన్ని నిరసిస్తూ,, టిపిసిసి ఆదేశాల మేరకు రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యం లో గురువారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం పనితీరుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మీద రాజకీయ కక్ష కట్టి దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పట్ల అవలంబిస్తున్న తీరును మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఘాటుగా హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలకు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కాలేక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ ఏర్వాల కృష్ణారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు అలిబిన్ అబ్దుల్లా, మాజీ ఏఎంసీ చైర్మన్ గురువు వినయ్ కుమార్, బాన్సువాడ మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ తో పాటు నాయకులు ఎజాజ్, నార్ల సూరి, వాహబ్, అజీమ్, జహీర్, రైస్ ,రవీందర్, నరసన్న ,బాబా, హాకీ ,మన్నాన్ ,ఉదయ్, సాయిలు, మట్ట సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో నీ ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగా మహిళలకి అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ఉచిత కుట్టు మిషన్ లను గురువారం లబ్ధిదారులకు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి జిల్లా కార్పొరేషన్ ఏడి దయానంద్ తోపాటు పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు ,లబ్ధిదారులు,మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలపై సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీన జరగనున్న ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలపై కళాశాల ప్రినిపాల్ ,అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సిల్వర్ జూబ్లీ వేడుకలకు కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు , ప్రస్తుత విద్యార్థులు హాజరై సిల్వర్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, సి డి సి కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## పలు కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం ఎస్ ఎన్ పురం గ్రామ పంచాయతీ పరిధిలోనీ కోటయ్య క్యాంపులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజువ్ నాన్న , వర్ని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష పెద్దమ్మ ఈ మధ్యకాలంలో మరణించడం జరిగింది. వారి కుటుంబాలని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# సీఆర్పీలు ఆడిట్ పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

- మహిళా సంఘాల రికార్డులను నిశితంగా పరిశీలించాలి
- లోపాలను గుర్తించి సభ్యులకు తెలియజేయాలి
- డిఆర్డిఏ,ఏ.ఓ., ఫైనాన్స్ జిల్లా అధికారి పరమాత్మ



వర్ధన్నపేట,ఏప్రిల్17,టైమ్స్ ఆఫ్ వార్త:
స్వయం సహాయక బృందాల సభ్యులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడమే కాకుండా పుస్తక నిర్వహణ, లావాదేవీల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండి మహిళలే సంస్థలను బలోపేతం చేసుకునే స్థాయికి ఎదగాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం సెర్ప్ ద్వారా కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్ ఆధారంగా మహిళా సభ్యులనే ఆడిట్ సిఆర్పీలు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్) లుగా తగిన శిక్షణ నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని డిఆర్డిఏ ఏవో ఫైనాన్స్ డిపిఎం పరమాత్మ అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో వర్ధన్నపేట క్లస్టర్ పరిధిలోని గీసుకొండ, సంగెం, పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల ఆడిట్ సిఆర్పి లకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమం మూడవరోజు జిల్లా ఫైనాన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ పరమాత్మ సందర్శించి, శిక్షణ విధివిధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వయం సహాయక బృందాలలో పుస్తక నిర్వహణను నిశితంగా పరిశీలించి అందులో జరిగే లావాదేవీలపై అవగాహన పెంపొందించుకొని నిర్దిష్టమైన ఆడిట్ నివేదికల రూపొందించాలని సిఆర్పి లకు సూచించారు. పుస్తక నిర్వహణలో లోపాలను గుర్తించి సభ్యులకు తెలియపరచడమే కాకుండా రికార్డులు నమోదు చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరంలో జరిగే స్వయం సహాయక బృందాలలో ఆడిట్ జరిగే విధంగా సెర్ప్ సిబ్బంది ప్రణాళికలు రూపొందించి ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సంఘాలలో ఎలాంటి తప్పులు జరిగినా పై అధికారుల ఆదేశానుసారం సంబంధిత లీడర్లు, వివోఏ ల పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏపిఎం వేణు, సెర్ప్ ఆడిటర్లు సంపత్, వెంకట్, సీసీలు గోలి కొమరయ్య, స్వామి, ఆడిట్ సిఆర్పిలు మమత, శోభ, భవాని, మండల సమైక్య అసిస్టెంట్ రేవతి, సి.ఓ. మురళి, సిబ్బంది తదితరులున్నారు.

# డోంగ్లి మండల నూతన ఆర్ఐ బాధ్యతలు స్వీకరించిన మావురం సాయిబాబా..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ జుక్కల్ నియోజకవర్గం డోంగ్లి మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా గురువారం సాయిబాబా బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇంతకుముందు నిజాం సాగర్ ఆర్ఐగా నిధులు నిర్వహించి డోంగ్లి లో తీసుకున్నట్టు సాయిబాబా తెలిపారు. డోంగ్లి లో ఇంతకుముందు నిధులు నిర్వహించిన వెంకటస్వామి నసురుల్లాబాద్ మండలం నికి బదిలీపై వెళ్లారు.

# బేతాళ స్వామి జాతరను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో గురువారం నుండి శనివారం వరకు మూడు రోజులపాటు నిర్వహించే బేతాళ స్వామి జాతర గురువారం ఉదయం బేతాళ స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజ మహోత్సవంలో పాల్గొని జాతరను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయసలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేతాళ స్వామి అందరిని చల్లంగా చూడాలని కోరారు. కులాలకు, మతాలకు, అతీతంగా అందరూ అధిక సంఖ్యలో భాగస్వాములై బేతాళ స్వామి జాతర మహోత్సవం విజయవంతం చేయాలని ఆయన కోరారు. గురువారం బండ్ల జాతర, శుక్రవారం కుస్తీ పోటీలు, శనివారం జాతర ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బేతాళ స్వామి ఆలయం అభివృద్ధి కమిటీ సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డిని పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సన్మానించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తోపాటు బేతాళ స్వామి జాతర నిర్వహణ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, తదితరులున్నారు .

# ఘనంగా శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర కళాశాల వార్షికోత్సవం వేడుకలు



వరంగల్,17ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:
శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం ఘనంగా కళాశాల వార్షికోత్సవం వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ సోనబోయిన సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నవల, నాటక, సినిమా కథ రచయిత డాక్టర్ పెద్దింటి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జిగిలి గోస, అనగనగా ఒక కోడి పెట్ట వీటిపై విస్తుతో ఉపన్యాసం ఇచ్చారు. నేటి కాలంలో తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఇప్పుడు ఉన్న పరిస్థితులలో తెలుగు భాష యొక్క ప్రాచుర్యం పెంచుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని, మనమందరం తెలుగు భాషను ప్రోత్సహించాలని, మన పిల్లలతో తెలుగు భాషను మాట్లాడించాలని సూచించారు. మనమందరం మానవ విలువలను పెంపొందించే విధంగా విలువలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు డిపార్ట్మెంట్ బి.ఓ.ఎస్. డాక్టర్ మంతిని శంకరయ్య, అధ్యాపకులు పరాశరం జయకృష్ణ, మేకల లింగమూర్తి, శ్రీధర్ల కుమారస్వామి, శెట్టి దేవరాజు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులున్నారు.



# ఎస్సీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన ఆర్డిఓ వేణుమాధవ్

## తుంగతుర్తి ఎమ్మార్వో దయానందం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





తుంగతుర్తి మండల పరిధిలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణుమాధవ్, ఎమ్మార్వో దయానంద, పత్రిక సమావేశంలో మాట్లాడుతూ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించడం ఇక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి పిల్లలు ఈ వసతి గృహంలో ఎందుకు రాత్రి వేళలో నిద్రించడం లేదు అని ఎంక్వయిరీ చేయడం కోసం రావడం జరిగిందన్నారు. వారితో పాటు ఆర్డిఓ ఆఫీస్ సిబ్బంది హాస్టల్ సిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు విద్యార్థులు ఎందువలన హాస్టల్ వసతి గృహంలో నైట్ నిద్రించడం తక్కువ శాతం విద్యార్థులు ఉండడం హాస్టల్లో 51 మంది విద్యార్థులు ఉండగా ఆరుగురు పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాసి వెళ్లగా మిగతా 45 మంది విద్యార్థులు పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎంక్వయిరీ ఆఫీసర్లు వచ్చినప్పుడు 26 మంది ఉన్నారు. అని అన్నారు.మిగతా రోజుల్లో రోజుల్లో ప్రజెంట్ అయిన విద్యార్థులు ఉదయం టిఫిన్ చేసి, మధ్యాహ్నం పాఠశాలలో లంచ్ చేసి, సాయంత్రం వేళల్లో వారు వెళ్లి నాలుగు గంటల తర్వాత సాయంత్రం వేళలో స్నాక్స్ పాలు ఇలాంటి సేవించి రాత్రి వేళలో భోజనాలు చేసి కొంత మంది మాత్రమే ఇక్కడ నిద్రించేవారని ఇంకా కొంతమంది వారి ఇంటి కి వెళ్లి నిద్రించేవారని మాకు ఇక్కడ సమాచారం తెలియపరుస్తున్నారు.ఈ వసతిగృహం ఊరు బయట చెరువు దగ్గరలో ఉండడం తో పాటు దగ్గరలోనే పలుకులాల సమాధులు, స్మశాన వాటిక అంతక్రియలు చేసే ప్రాంతాలు ఉండడం వలన పిల్లలకు భయభ్రాంతులకు చెందుతూ రాత్రి వేళలో విద్యార్థులు తక్కువ పర్సంటేజీ నిద్రించడం జరుగుతుందని తెలియపరుస్తున్నారు. వీటన్నిటిని సమీక్షించి పై అధికారులకు రాతపూర్వకంగా నివేదికను అందజేస్తామన్నారు చుట్టుపక్కల ప్రాంతాలను సమీక్షించి ఎంక్వయిరీ చేసి పై అధికారులకు తెలియపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మార్వో, ఆరైలు, ఆఫీస్ సిబ్బంది,ఎస్సీ బాలికల వసతి గృహ ప్రిన్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిర మహిళ డైరీ సభ్యులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క కలల ప్రాజెక్టు ఇందిరమ్మ మహిళ డైరీ పై గురువారం మండల పరిధిలోని గోవిందపురం (ఏ)గ్రామంలో ఇందిరా డైరీ లో మెంబర్షిప్ కట్టిన సభ్యులందరికీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ పథకంలో గేదెలతో పాటు పాలిచ్చే ఆవులను కూడా ఇచ్చే అవకాశం ఉంది కనుక సభ్యులందరూ సకాలంలో డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలని ఇంకా సభ్యులుగా చేరిన వారు వెంటనే ఇందిరా డైరీ లో మెంబర్షిప్ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరా డైరీ సభ్యులుvo ఓబి వారు voa లుమండలం ఏపీఎం సురేంద్ర బాబు , డి పి ఎం రాజారావు ఇందిరా డైరీ సిసి వెంకటేశ్వర్లు క్లస్టర్ ఝాన్సీ , గ్రామ పెద్దలు భాగం నాగేశ్వరావు , భాగం పాపారావు , డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు



# నేడు ఉత్తమ గుణాలు బోధించిన రోజు

కవి,లెక్చరర్ ఉమాశేషారావు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



నేడు గుడ్ ఫ్రైడే,లోకాన్నిసన్మా ర్గం లో నడిపేందుకు క్రీస్తుమ ళ్ళీ పుట్టిన రోజుక్రీస్తు మళ్ళీ జన్మించిన రోజు ఈ రోజు గుడ్ ఫ్రైడే. గుడ్ ఫ్రై డే అంటే ఏమి టి?క్రైస్తవులు దానికి ఎందుకు ప్రాధాన్యత ఇస్తారు?గుడ్ఫ్రైడే ను శుభ శుక్రవారం అని కూడా పిలుస్తా రు.క్రైస్తవు లు ఇది పండగల భావిస్తారు. దీనికి కార ణం ఆ పదంలో గుడ్ అంటే శుభమని ఉండడమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడే అంటే క్రైస్తవుల ప్రకారం వాళ్ళు చేసి న పాపాల కోసం తన ప్రాణాల ను జీసస్ సిలు వపై పణంగా పెట్టాడని చెబు తారు. జీసస్ను సిలువ పై వే లాడదీసిన రోజు ను పవిత్ర శుక్రవారము లేదా బ్లాక్ ఫ్రైడే అనికూడా పిలుస్తా రు.ఏసుప్రభువు చనిపోయిన రోజు గుడ్ ఫ్రైడే గా పిలుస్తా రు.ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దే వుని తల చుకుంటారు, ప్రార్థన లోగడు పు తారు.ఏసుప్రభువు సమస్త మానవాళి చేసిన పా పాలకు తన ప్రాణాలను అర్పించి,పున రుత్థానం చెందాడని చెబుతా రు. మరికొందరు గుడ్ అనే పదం ఇంగ్లీషులో ఏమైతే అర్థం ఇస్తుందో దాని ప్రకారంగా నే హోలీ ఫ్రైడే అని పిలుస్తార ని చెప్తారు. లెంట్ కాలంలోనే గుడ్ ఫ్రైడే వస్తుంది ఈ సమ యంలో క్రైస్తవులు మాంసా హారం తీసుకోరు. గుడ్ ఫ్రైడే రోజున ఒకసారి పూర్తిస్థాయి భోజనం మరో రెండుపూటలు పలహారం తీసుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే రోజును ఒక్కొక్కరు ఒక్కొక్క పద్ధతిని పాటిస్తారు. కొందరు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరి పి ప్రార్థనను ముగించేందుకు సూచనగా 33 సార్లుచర్చిగంట ను మోగిస్తారు. క్రిస్మస్ వేడు కల కంటే చాలా ప్రాచీనమైన ది. గుడ్ ఫ్రైడే. క్రైస్తవుల ప విత్ర గ్రంథం బైబిల్ కూడా జీస స్ పుట్టుక గురించి ఆయన పు ట్టిన తేదీ గురించి ఎక్కడ ప్రస్తా వించలేదు. కానీ ప్రభువు ను శిలువ వేయడాన్ని గురించి ప్రస్తావించింది.యూదాఇస్క రియోత్ అనే ఏసుప్రభు శిష్యు డు కేవలం 33 వెండి నాణాల కోసం యేసు ప్రభువుకు నమ్మ కద్రోహం చేస్తాడు. క్రీస్తు ఎక్కడ ఉన్నడో సైన్యానికి చెప్పేస్తాడు. ఆ తర్వాత క్రీస్తును తీసుకురా వడం ఆయన్ను సిలువ వేయ డం సిలువపై వేలాడి ఉండగా ప్రభువు చివరిగా మాట్లాడే ఏ డు మాటలను క్రైస్తవులు ఈ రోజు గుర్తు తెచ్చుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. క్రీస్తు యేసు తాను భూమిపై బతికున్నరోజు ల్లోఎన్నో బోధనలు చేశారు. అందులో ముఖ్యమైనది తమ పొరుగు వారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలని చెబు తారు. దీన్నే క్రైస్తవులు అనుస రిస్తారు. క్రైస్తవ మతంలోని కొ న్ని తెగలు గుడ్ ఫ్రైడేనుసంతో షకరమైన రోజుగా కూడా చూస్తారు.ఎందుకంటే యేసు సిలు వలోతనరక్తంతోతమను,పాపా ల నుంచి రక్షించాడని వారు నమ్ముతారు. కొందరు త మ పూర్వీకుల సమాధుల వద్ద కు వెళ్లి క్యాండిల్స్ ని వెలిగించి సంతాపం వ్యక్తంచేస్తారు.చాలా మంది క్రైస్తవులు ఏసు క్రీస్తు మరణానికి ప్రాతికగా సిలువ లు ఛాయాచిత్రాలు విగ్రహాలపై నల్లని వస్త్రాన్ని కప్పుతారు. ఈ గుడ్ ఫ్రైడే ను భారతదేశం, కెనడా, యూకే, జర్మనీ, ఆస్ట్రే లియా,బెర్ముడా,బ్రెజిల్,ఫిన్లాండ్,మాల్టా,మెక్సికో,న్యూజిలాండ్, సింగపూర్, స్వీడన్ వం టి అనేక ఇతర దేశాల్లో పాటి స్తారు. ప్రభుత్వం కూడా సెలవుదినంగాప్రకటించింది.క్షమ,ప్రేమ,త్యాగం,మానవత్వం,ప్రక్షాళన అనే బోధనలు జీసస్ తన శిలు వ ద్వారా ప్రపంచా నికి అందిం చాడు.

# బిచ్కుంద పోస్టు కార్యాలయం పునర్నిర్మాణానికి 40 లక్షల కేంద్రం నిధులు మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద పోస్టు కార్యాలయం పునర్నిర్మాణం కోసం కేంద్రం ఆమోదం తెలపడం జరిగింది. తమ్మేవార్ అజయ్ బిజెపి జుక్కల్ కాంసెన్సీ ఐటీ సెల్ కన్వీనర్ ఢిల్లీకి వెళ్లి కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లి బిచ్కుంద పోస్ట్ ఆఫీస్ నిర్మాణం కోసం 40 లక్షలు మంజూరు చేసుకొచ్చినందుకు వారికి బిచ్కుంద మండల బిజెపి పార్టీ తరఫున బిచ్కుంద మండల గ్రామ,ప్రజల తరఫున తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిజెపి బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షుడు షెట్పల్లి విష్ణు.

# మండలంలో బిఎస్ఎన్ఎల్ సమస్యలను ప్రస్తావించిన టీఏసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) రీజినల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశం నల్లగొండ పానగల్ ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సంస్థను బలోపేతం చేసి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు,ప్రైవేటు సంస్థలకు దీటుగా బిఎస్ఎన్ఎల్ సంస్థను అగ్రభాగాన నిలపాలని అధికారులకు సూచించారు,మారుమూల ఏజెన్సీ,కొండ ప్రాంతాల వారికి కూడా బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని పిలుపునిచ్చారు.అవసరమైన చోట కొత్త టవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అదేవిధంగా 2జి,3జి,4జి,5జి సేవలను ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.బిఎస్ఎన్ఎల్ సంస్థను మరింత విస్తృతపరచటానికి ప్రజల్లో అవగాహన కల్పించడానికి అడ్వైజరీ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని కోరారు. అనంతరం బోనకల్ మండలం చెందిన టెలికం కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ డిస్టిక్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ ముష్టికుంట్ల గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన దృష్టికి మండలంలో బిఎస్ఎన్ఎల్ సమస్యలను తీసుకువెళ్లారు,మండల వాసులకు బిఎస్ఎన్ఎల్ సేవలను అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు, సానుకూలంగా స్పందించిన డీజిఎం త్వరలోనే మండలంలో బిఎస్ఎన్ఎల్ సేవలను వినియోగదారులకు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు,ఖమ్మం జిల్లాకి సంబంధించిన టెలికామ్ అడ్వైజర్ కమిటీ సభ్యులను సమావేశంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్య వద్దిరాజు చంద్ర,ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు,డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ టీఏసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎస్ కె ఇమామ్ సాహెబ్, యసా వేంకటేశ్వర్లు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, మచ్చా రామారావు,బానోత్ రంజిత్ నాయక్, పల్లెల రామ లక్ష్మయ్య,బడసు కనకరాజు, పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## గర్భిణీలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



'పోషన్ పక్వాడా' పథకంలో భాగంగా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. పోషకాహార లోపం వల్ల గర్భవతులకు, బాలింతలకు కలిగే నష్టాలపై ఐసీడీఎస్ సీడీపీఓ పద్మ అవగాహన కల్పించారు. ఈనెల 8వ తేదీన మొదలై 22వ తేదీ వరకు కొనసాగనున్న పోషణ పక్వాడా అభియాన్ పథకం లో భాగంగా ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు గర్భిణీ మహిళలకు నూతన వస్త్రాలను,పండ్లను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీస్ సీడీపీఓ పద్మ హాజరై గర్భిణులకు,బాలింతలకు సరైన సమతుల్య పోషక ఆహారం తీసుకోకపోవడం పట్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏప్రిల్ 8వ తేదీన ప్రారంభమైన పోషణ పక్షోత్సవాల్లో భాగంగా 15 రోజుల పాటు కొనసాగే వివిధ కార్యక్రమాలలో ప్రతి గ్రామాలోని ఇంటింటికి వెళ్లి పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలపై మహిళలకు అవగాహన కల్పించి వారిని చైతన్య పరచడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గర్భిణీ మహిళల్లో, బాలింతల్లో ఐరన్ మరియు కాల్షియమ్ లోపాల వల్ల కలిగే అనర్థాలు, ఆకుకూరల ప్రాముఖ్యత మరియు సమతుల్య పోషక ఆహారం తీసుకోవడం తో కలిగే లాభాల పై వారికి అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గర్భిణీ మహిళలు చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్,మెడికల్ ఆఫీసర్ వినీత్ రెడ్డి,ఎపిఎం గంగారాం,పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయ కర్త రాంబాబు,ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ విజయరాణి,అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం,ఆయా గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌ను ప్రజలే కూలుస్తారు

## ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకేం పట్టలేదు బంగ్లాదేశ్ మాదిరిగా ప్రజలే ఉద్యమిస్తారు కంచభూములపై ప్రధాని నరేంద్ర మోడీ మౌనమెందుకు? : కెటిఆర్

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే ఆలోచన తమకు లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అ న్నారు."ఈ ప్రభుత్వాన్ని పడగొ ట్టే ఖర్మ మాకేం పట్టలేదు.. బం గ్లాదేశ్ లాగా ప్రజలే కూలగొడతారు" అంటూ సంచల న వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ ఎంఎల్ఎ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం అని, ప్రజలు తమ దగ్గరకు వచ్చి ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నారని మాత్రమే చెప్పారని అన్నారు. కాంర గెస్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించాలనే ప్రజలే కోరుతున్నారని, సమయం వచ్చినప్పుడు ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే భద్రత లేకుండా రాష్ట్రంలోని ఏ గ్రామానికైనా వెళ్లాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండాలని తాము కోరుకుంటున్నామని, రేవంత్ రెడ్డే ఐదేళ్లు సిఎంగా ఉండాలని ఉద్ఘాటించారు. అప్పుడే రాష్ట్రంలో కాం గ్రెస్ మరో 20 ఏళ్ల పాటు అధికారంలోకి రాదని విమర్శించారు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్థం కావాలని అన్నారు. పార్టీ ఫిరాయింపులను మెదలు పెట్టిందే కాంగ్రెస్ అని ఆరోపించారు. ఆ యారాం గయారాం సంస్కృతిని ఇందిరాగాంధీ తీసుకువచ్చారని గుర్తుచేశారు. పార్టీ మారిన ఎం ఎల్ఎలు ఎక్కడ ఉన్నారో వారికే తెలియటం లేదని ఎద్దేవా చేశారు. వారు ఏ పార్టీలో ఉన్నారని అడిగితే.. తనకేం తెలుసని కడియం శ్రీహరి అంటున్నారని.. ఆయన ఏ పార్టీలో ఉన్నారో అంత అ యోమయంగా ఉందని సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో గురువారం బిఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు డైరెక్షన్స్‌ను స్వాగతిస్తున్నామని అన్నారు. వందల ఎకరాల్లో పర్యావరణాన్ని ఎలా పునరుద్ధరణ చేస్తారో రాష్ట్ర ప్రభుత్వాన్ని చెప్పాలనటం సంతోషకరమని అన్నారు. సుప్రీంకోర్టు డైరెక్షన్ తర్వాత ఇంకో సిఎం అయితే రాజీనామా చేసేవారని.. రేవంత్ రెడ్డి కాబట్టి దులుపుకుని పోతున్నారని విమర్శించారు. ఇది హెచ్‌సియు విద్యార్థులు, ప్రొఫెసర్ల, పర్యావరణవేత్తల విజయం అని కెటిఆర్ అభివర్ణించారు. అధికార మదంతో విర్రవీగి రారాజులం, నియంతలం అని భావిస్తే అది పొరపాటు అని పేర్కొన్నా రు. గచ్చిబౌలి హెచ్‌సియు వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజా స్వామ్యాన్ని కాపాడాయని, న్యాయ వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. తమ వాదనను సమర్థిస్తూ నివేదికను అందజేసిన కేంద్ర సాధికార సంస్థకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. న్యాయ స్థానంలో విషయం తేలేదాక కంచ గచ్చిబౌలి భూమిని తాకట్టు పెట్టడానికి, లీజుకు ఇవ్వరాదని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ తన రిపోర్టులో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. ఆర్థిక అవకవతవలపై ఏజెన్సీలతో విచారణ చేయాలని సుప్రీంకోర్టుకు ఇచ్చినా నివేదికలో తెలిపిందని అన్నారు.

ప్రధాని మోదీ స్పందించి విచారణకు ఆదేశించాలి :కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పందించాలని కెటిఆర్ అన్నారు. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేకపోతే మోదీకి కూడా కాంగ్రెస్ కుంభకోణంలో వాటా ఉందని నమ్మాల్సి వస్తుందని తెలిపారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు జడ్జితో లేదా సిబిఐ, సివిసి లేదా ఇతర విచారణ సంస్థలతో విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ డైలాగులు కొడితే సరిపోదని విచారణ జరిపించాలని కోరారు. మోదీ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని అన్నారు. తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూళ్లు చేస్తున్నారని ఏడాది క్రితం మోదీ అన్నారని గుర్తుచేశారు. ఏడాదికి ఒకసారి మాత్రమే కాంగ్రెస్ సర్కార్‌పై మోదీ మాట్లాడుతున్నారని అన్నారు. ప్రవచనాలు చెబుతున్న మోదీ.. రేవంత్ ప్రభుత్వంపై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ నాయకులా..! వీధి రౌడీలా..?

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పై కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లు చార్జ్‌షీట్‌లో చేర్చడంతో కాంగ్రెస్ నిరసన చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సమక్షంలోనే కిషన్ రెడ్డి పై అశ్లీల వ్యాఖ్యలు చేయడం దారుణం అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కుంబకోణలకు కేరఫ్ అడ్రస్ అని నిజాలు బయటపడుతుంటే భరించలేని కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీల ప్రవర్తిస్తూ బిజెపి నాయకులపై, మోదీ పై అశ్లీల పదజాలంతో దుషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. వీధి గుండాలు వ్యవహారించినట్లు వ్యవహారిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. గతంలో బండి సంజయ్, ఆర్ఎస్ఎస్ నాయకులపై కూడా బెదిరింపులకు పాల్పడటం కాంగ్రెస్ గుండా రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. అంజన్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేసారు.

## శుభకార్య మహోత్సవానికి రాష్ట్ర గిడ్డింగుల కార్పొరేషన్ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రధానం మహోత్సవానికి హాజరై ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డింగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. మండల పరిధిలోని బస్వాపురం గ్రామానికి చెందిన అందే శ్రీనివాసరావు- గంటమ్మ దంపతుల కుమార్తె నవ వధువు కవిత ప్రధానం మహోత్సవానికి హాజరై ఆశీర్వదించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు, కన్నెబోయిన సీతా రామయ్య, బస్వాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాజహాన్, కన్నెబోయిన పాండురంగారావు, మార్గం నాగరాజు, అందే అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతీయ కిసాన్ జాతీయ సమితి సభ్యుడిగా కొండపర్తి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తమిళనాడు రాష్ట్రంలో నాగపట్నంలో జరిగిన భారత జాతీయ కిసాన్ సభ 30వ జాతీయ మహాసభలో జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికైన చింతకాని మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కొండపర్తి గోవిందరావు. ఆయన ఎంపిక పట్ల సిపిఐ నాయకులు పావులూరు మల్లికార్జునరావు, కూచిపూడి రవీంద్రబాబు, ఏపూరి రవీంద్రబాబు , అబ్బూరి మహేష్ ,దూసరి శ్రీరాములు, దూసరిగోపాల్ రావు హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

### బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం శ్రీను



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ంతకాని మండలం నాగిలిగొండ గ్రామం చెందిన బోరిగొర్ల సత్యం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న సందర్భంగా ఎమ్మెల్సీ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫారసుతో మంజూరు చేసిన సీఎంఆర్ చెక్కు రు. 19500 ను బి ఆర్ ఎస్ మండల నాయకులు గడ్డం శ్రీను మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చాట్ల భగవాన్, కొంగర రాము, మద్దినీ వెంకటేశ్వర్లు ,అరికోట్ల ప్రసాదు, అరికోట్ల సుమన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలకు వెళ్లే దారి శుభ్రంగా ఉంచండి


### పాఠశాల విద్యార్థుల ఆవేదన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల పరిధిలోని కొదుమూరు గ్రామంలో ప్రాథమిక మరియు హై స్కూల్ కు వెళ్లడానికి వెళ్లే దారి నిన్నటి వర్షానికి పూర్తిగా నీటితో నిండిపోయింది, ఇప్పుడు పిల్లలకు పరీక్షలు జరుగుతున్నాయి, విద్యార్థిని విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు, నీళ్లు ఎటు పోవడానికి దారి లేక ఇక్కడే ఆగిపోయాయి, పిల్లలు ఒక చేత్తో చెప్పులు ఒక చేత్తో బ్యాగులు మోసుకుని పాఠశాలలకు వెళ్ళవలసి వస్తోంది, చిన్న వాన కూడా పాఠశాల కు వెళ్లే దారి జలమైపోతుంది, దీనికి శాశ్వత పరిష్కారం ఉంటే బాగుంటుందని విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## రాఘవపురం గ్రామం నందు మా ఇంటి మణిదీపం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా చింతకాని మండలం లో రాఘవపురం గ్రామం నందు కొత్తగా జన్మించిన రెండవ బాలిక తల్లిదండ్రులను డిపిఓ అశలత సన్మానించి ఆడపిల్లలను సంరక్షించుకంటే సమాజం అభివృద్ధి చెందుతుందని, అవకాశం ఇస్తే ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తారని తెలిపారు. కార్యక్రమం లో పాల్గొన్నవారు. శివమ్మ, విజయలక్ష్మి, పద్మావతి, ప్రవీణ్ కషీర్ ,పద్మ, కనకమ్మ ఆశాలు ,గ్రామ కార్యదర్శి, పల్లె దవాఖాన డాక్టర్ ,గౌతమీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నవ వధువును ఆశీర్వదించిన యాదవ సంఘం నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం బస్వాపురం గ్రామంలో అందే శ్రీనివాస్ యాదవ్ మరియు గంటమ్మ కుమార్తె కవిత ప్రధాన కార్యక్రమంలో పాల్గొని నవ వధువును ఆశీర్వదించిన రాష్ట్ర, జిల్లా యాదవ సంఘం

## జాతీయ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్‌కు ఎంపిక అయిన పుట్టపాకకు చెందిన కర్నాటి అక్షిత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత




నారాయణపూర్ మండలం పుట్టపాక గ్రామానికి చెందిన కర్ణటి అక్షిత తండ్రి కర్నాటి శ్రీనివాస్, హైదరాబాద్ లోని కంచన్ బాగ్ కేంద్రీయ విద్యాలయంలొ విద్యను అభ్యసిస్తుంది,ఈ నేల ఏప్రిల్ 15నుండి 17 వరకు జరిగిన 54వ కెవిఎస్ రీజినల్ స్పోర్ట్స్ మీట్ - 2025ఆర్చరీ చాంపియన్షిప్ లో 70,60,50 &,30 మీటర్ల విభాగంలో విజేతగా నిలిచి జాతీయ ఆర్చరీ స్పోర్ట్స్ మీట్ కు ఎంపిక అయింది..గత సంవత్సరం జాతీయ స్థాయిలో బ్రౌన్స్ మెడల్ సాధించింది.

## చెక్కును పంపిణీ చేసిన పగడాల

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నాగిలిగొండ గ్రామానికి చెందిన మంచాల జ్యోతి కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన చెక్కును 20,500 రూపాయలు ను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణ ,మాజీ సర్పంచ్ జమ్మల కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏపూరి సత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలశౌ రి జయరాజు,మురళీకృష్ణ మరియు కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య పాల్గొని చెక్క్ నీ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో చెక్కుని తీసుకున్న లబ్ధిదారు ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లుకి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసినారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# ఈడి, సిబిఐ, ఈసి బిజెపి జేబు సంస్థలు

(మొదటి పేజీ తరువాయి)..



పిలుపుమేరకు బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు వంటి పథకాలతో రాహుల్ గాంధీ శారిష్మా దేశవ్యాప్తంగా ప్రజాధరణ పొందుతుందని, జరగబోయే బీహార్ ఎన్నికల్లో తాము గెలవ లేమన్న భావనతో ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన బిజెపి 2012 నాది నేషనల్ హెరాల్డ్ కేసును బెల్టు తీసి ఈడి కేసుల పేరుతో గతంలో పలుమార్లు ప్రశ్నించినప్పటికీ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఈడి వ్యవహరించిన ప్రజాస్వామ్యమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నిశితంగా విమర్శించారు. ఈ భారీ ప్రదర్శనలో ఉప ముఖ్య మంత్రి బట్టి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, టిపిసిసి వర్కింగ్ అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఎం అనిల్ యాదవ్ కాంటోమెంట్స్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఆమెర్ అలీ ఖాన్, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు, కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, ఫహీం ఖురేషి, హస్మతుల్లా హుసేని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు జపాన్ దిగ్గజ కంపెనీ మారుబెనీ



(మొదటి పేజీ తరువాయి)..

తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. సుమారు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఫ్యూచర్‌సిటీలో మొదటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మారుబెనీ కంపెనీ ముందుకు రావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగా.. : తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని, మారుబేని కంపెనీకి ప్రభుత్వం తరఫున తగిన మద్దతు ఉ ంటుందని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. భారత్‌తో జపాన్‌కు అనేక ఏళ్లుగా స్నేహ సంబంధాలు ఉన్నందున పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని సిఎం అన్నారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో భాగంగా మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉ ందన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న విధానాలను మారుబేని నెక్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ అధికారి దై సకాకురా అభినందించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించిన దై సకాకురా రాష్ట్రంలోని అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామని తెలిపారు.

**మెట్రో రైలుకు రూ.11,693కోట్ల కేటాయించండి: జైకాకు విజ్ఞప్తి**

జపాన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ టీమ్ వివిధ పేరుమోసిన కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అవుతోంది. అందులో భాగంగానే గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ము ఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు,

ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్‌ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో జైకా ప్రతినిధులకు వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉ న్నాయని జైకా బృందానికి చెప్పారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం అంటే రూ.11,693 కోట్లు రుణం అందించి మద్దతు ఇవ్వాలని సిఎం రేవంత్ బృందం కోరింది. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని సిఎం చెప్పారు. మెట్రోతో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు, కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని విజ్ఞప్తి చేశా రు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలన్న తన ఆలోచనలను సిఎం వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ముఖ్యమంత్రితో పేర్కొన్నారు.

**సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన బృందం**

సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని గురువారం సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉ త్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోప్ వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, విఎఫ్ఐ, గేమింగ్ రంగాల్లో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్–టు–ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే ఆధునిక ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి తన భవిష్యత్ విజన్‌ను వారితో పంచుకున్నారు.

# ఎడపల్లిలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో బాగంగా ఎడపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో 328 పశువులకు టీకాలు వేశారు. ఈసందర్భంగా పశు వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ... పాడి రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించి కాపాడుకోవాలని సూచించారు. మండలం లోని అన్ని గ్రామాలలో పశువులకు ఈటీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది మహేందర్, సుశాంత్, పోశెట్టి, ఖాసీఫ్ ఎడపల్లి గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో పశువులను సంరక్షించుకోవాలి

**మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాబురావు**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పశువులను సంరక్షించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాబురావు అన్నారు. గురువారం మండలంలోని గుపన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నేటి నుంచి మే 15 వరకు ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా 272 గేదెలకు 22 ఆవులకు టీకాలు వేసినట్లు తెలిపారు. సంవత్సరానికి ఒక్కో గేదకు రెండు దఫాలుగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది డి. శ్రీనివాస్, ఎల్ ఎస్ ఏ. గడప నరేష్ కుమార్, వి ఏ. అబ్దుల్ జావిద్, గంగారాం, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# సిర్పూర్ లో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం

మోపాల్ మండలం సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిర్పూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను అలాగే ఇతర గ్రామాల లోని పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తల్లిదండ్రులను కలిసి సిర్పూర్ ఉన్నత పాఠశాల సాధించిన విజయాలను, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు పొందిన బహుమతుల వివరాలను, తెలియజెప్పి విద్యార్థులచే రూపొందించబడిన సిరిలేఖలు పుస్తకాన్ని తల్లిదండ్రులకు అందజేశారు. వచ్చే విద్యా సంవత్సరం సిర్పూర్ గ్రామంలోని విద్యార్థులందరూ సిర్పూర్ పాఠశాలలలోనే చేర్పించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ కోరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీకి వెళ్లి కార్యదర్శిని అలాగే అక్కడికి వచ్చిన విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలిసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ డాక్టర్ హజారే శ్రీనివాస్, లాటికర్ రాము, డాక్టర్ కాసర్ల నరేష్ రావు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు న్యూట్రిషన్ కిట్లు అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

బిఆర్ఎస్ నాయకులు చింతకాయల రాజు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గణేష్ బీగాల పుట్టినరోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాల సదన్లో కేక్ కటింగ్, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమంతో పాటు శిశు సంరక్షణ విభాగంలో పిల్లలకి న్యూట్రిషన్ సంబంధించిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, దాత్రిక పరమేష్, గంగామణి, పద్మ, పావని, అగ్గు సంతోష్, భాస్కర్, అజయ్, సాదిక్, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రమణ్

**శుభాకాంక్షలు తెలిపిన సర్పంచుల సంఘం జేపసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



తెలంగాణ ఉద్యమకారుడు దాసోచి శ్రవణ్ శాసనమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసమే కృషి చేస్తుందని, రైతులు కార్మికులు కర్షకులు వ్యాపారస్తులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందదడంతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాలన గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలకు అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రజలు వద్దురా నాయన కాంగ్రెస్ పాలన మళ్లీ కెసిఆర్ రావాలి రాష్ట్రం బాగుంటాలని కోరుకుంటున్నారన్నారు.

# విచారణ పూర్తయ్యే వరకు నియామకాలు వద్దు

(మొదటి పేజీ తరువాయి)..

ఇవ్వడంతో ఫలితాలు విడుదల చేయడానికి ఎలాంటి ఆటంకం ఏర్పడలేదు. అయితే గ్రూప్–1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని పలు పిటీషన్లు దాఖలు కావడంతో నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది. యథావిధిగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, కాకపోతే తుది తీర్పు ఇచ్చే వరకూ పోస్టింగ్‌లు ఇవ్వొద్దని హైకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది. దాంతో తమ నియామకాల కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల్లో నిరాశ అలముకుంది. మళ్లీ గ్రూప్–1 పరిస్థితి ఇలా టర్న్ తీసుకుందేమిటని అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది. కాగా, గ్రూప్–1 పరీక్షలో భారీ స్కామ్ జరిగిందని ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు గ్రూప్–1లో ఎలాంటి అవకతవకలు జరగలేదని టిజిపిఎస్‌సి క్లారిటీ ఇచ్చింది. ఈ క్రమంలో ఇష్యూ కోర్టుకు చేరడంతో నియామక ప్రక్రియకు హైకోర్టు బ్రేక్ వేసింది. దీంతో కోర్టు నిర్ణయంపై అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇటీవల వెల్లడించిన గ్రూప్–1 జనరల్ ర్యాంకింగ్‌ను సవాల్ చేస్తూ 20 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్‌లు దాఖలు చేశారు. జిఆర్ఎల్‌లో అవకతవకలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. మెయిన్స్ పత్రాల మూల్యాంకనం సరిగా నిర్వహించలేదని, అందుకే అభ్యర్థులు నష్టపోయారని పిటిషనర్లు పేర్కొన్నారు. మూల్యాంకనం, నియామకాలు నిబంధనలకు విరుద్ధమని, తిరిగి మూల్యాంకనం చేయాలని లేదంటే మరోసారి మెయిన్స్ నిర్వహించాలని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మూల్యాంకనంపై హైకోర్టు పర్యవేక్షణలో లేదా స్వతంత్ర సంస్థతో విచారణ చేయించాలని కోరారు. ఈ మేరకు ప్రతివాదులను ఆదేశించాలని 20 మంది గ్రూప్–1 అభ్యర్థులు అభ్యర్థించారు. తెలంగాణ ప్రభుత్వం, టిజిపిఎస్‌సిని ప్రతివాదులుగా చేర్చారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం తదుపరి విచారణను ఈ నెల 28కి వాయిదా వేసింది. కాగా, గ్రూప్–1 ఫలితాలు రాజకీయ దుమారం రేపిన విషయం తెలిసిందే. రెండు సెంటర్లలోనే 74 మందికి ర్యాంకులు వచ్చాయని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999